జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
ఈ 8886022523,900062IIII
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 38 విశాఖపట్నం | శనివారం 30 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# జరగబోయేది కురుక్షేత్రమే...

## ప్రజలందరూ అండగా ఉండాలి:జగన్ పిలుపు..

విజయవాడ:ప్రజాపాలన ప్రతినిధి: కురుక్షేత్రం యుద్ధం జరగబోతుందని సీఎం జగన్ అన్నారు. ఐదో విడత వైఎస్సార్ వాహనమిత్ర నిధులను విజయవాడ లో జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం జగన్ విడుదల చేశారు. 2,75,931 మందికి పది వేల చొప్పున 275.93 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో వేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంగా వాహన డ్రైవర్ల కష్టాలు తెలుసుకొని వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తున్నట్టుగా చెప్పారు. బతుకుబండి లాగడానికి ఇబ్బందిపడే ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉ ంటుందన్నారు. అటో, ట్యాక్సీ డ్రైవర్లకు ప్రతీ ఏటా వాహనమిత్ర



ద్వారా ఏడాదికి పదివేలు అందచేస్తున్నట్టు చెప్పారు. 2,75,931 మందికి 275.93 కోట్లు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఆటో, ట్యాక్సీలను నడుపుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం చేదోడు వాదోడుగా ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. మీ వాహనాలకు సంబంధించి ఇన్స్యూరెన్స్, వాహనాల పిట్ నెస్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలని సీఎం డ్రైవర్లకు సూచించారు. వాహనాల్లో ప్రయాణికులు ఉన్నారని మర్చిపోవద్దన్నారు.తమ ప్రభుత్వం అందరి ప్రభుత్వంగా సీఎం జగన్ పేర్కొన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలిచ్చి నిర్మాణం చేపడుతు న్నట్టుగా చెప్పారు. ఇళ్ల వద్దకే బర్త్, క్యాస్ట్ సర్టిఫికేట్ మీ ఇంటి వద్దకే వచ్చి జల్లెడ పడుతున్నారన్నారు. మన ఊళ్లలోనే ఇంగ్లీషు మీడియం చదువులు చెప్పిస్తున్నట్టుగా సీఎం గుర్తు చేశారు. మీ వార్డు, గ్రామాల లో లంచాలు లేని వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలన్నీ మీ ఇంటి ముందుకే తెచ్చామని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిల్లో మహిళ పోలీస్ ఏర్పాటు చేశామన్నారు. జగనన్న అరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి తిరుగుతూ వైద్య పరీక్షలు చేయిస్తున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఎవరో ఉ ద్యమాలు చేస్తే అమలు చేయలేదన్నారు. తన పాదయాత్రలో సమస్యలు గుర్తించి అమలు చేస్తున్నానని ఆయన వివరించారు. ఇక ఎన్నికలపై జగన్ మాట్లాడుతూ, "నిరుపేదల కోసం నిలబడిన మన ప్రభుత్వం ఒక వైపు ఉంటే.. నిరుపేదలను వచ్చించిన వారు మరొక పక్క ఉన్నారు. సామాజిక అన్యాయాలు చేసే ప్రత్యర్థులతో యుద్ధం జరగబోతుంది.

## అక్టోబరు 1 నుంచి కృష్ణా జిల్లాలో


## వారాహి విజయ యాత్ర..

### అవనిగడ్డలో బహిరంగ సభతో శ్రీకారం



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: :జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్ర నాలుగో దశ కృష్ణా జిల్లా నుండి ప్రారంభం కానుంది. ఈమేరకు ఆపార్టీ నేతలు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో వారాహి విజయ యాత్రను అవనిగడ్డ నియోజకవర్గం నుండి ప్రారంభించనున్నారు.నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డలో అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. యక్కటి దివాకర్ వీణాదేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బహిరంగ సభ జరగనుంది. సభా నిర్వహణకు ఏర్పాట్లను జనసేన నాయకులు శుక్రవారం ప్రారంభించారు.వారాహి వాహనంపై నుంచి సభికుల్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. ఉమ్మడి ఉభయ గోదావరి, విశాఖ జిల్లాల్లో మూడు దశలుగా పూర్తయిన వారాహి విజయ యాత్ర 4వ దశగా కృష్ణా జిల్లాలో 5 రోజులపాటు కొనసాగనుంది. బహిరంగ సభ అనంతరం మచిలీపట్నం చేరుకుని 2, 3 తేదీల్లో పవన్ కళ్యాణ్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2వ తేదీన కృష్ణా జిల్లా జనసేన నాయకులతో సమావేశం అవుతారు. 3వ తేదీన జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరిస్తారు. 4వ తేదీ పెడన, 5వ తేదీ కైకలూరు నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ పర్యటిస్తారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర



న్యూఢిల్లీ : ప్రజాపాలన ప్రతినిధి: చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు కేటాయించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ 106వ సవరణ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ నెల 28న బిల్లుపై సంతకం చేసినట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ (106 సవరణ) చట్టంగా రూపం దాల్చింది. లోక్ సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు (33 శాతం) సీట్లు రిజర్వుకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొనబోయే లేదా ఆ తర్వాత నిర్ణయించే తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి రానుంది. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధించిన నిబంధనల కారణంగా ఈ బిల్లు చట్టరూపం దాల్చినా మహిళా రిజర్వేషన్ ఎప్పటి నుంచి అమలవుతుందన్న సందిగ్ధత నెలకొనివుంది. నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందని కేంద్రప్రభుత్వం ఈ బిల్లులో పొందుపరచడమే సందిగ్ధతకు కారణం. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సివుంది. కోవిడ్ కారణంగా 2021 జనాభా లెక్కలు వాయిదా వేయడంతో ఈ విషయంలో ఇప్పటికీ గందరగోళం నెలకొన్న సంగతి విదితమే. 2024లో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత జనాభా గణన ప్రక్రియ మళ్లీ ప్రారంభమైనా, అది పూర్తి కావడానికి కనీసం రెండు మూడేళ్లు సమయం పడుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఏళ్ల తరబడి జరిగే ప్రక్రియ. అందువల్ల మహిళా రిజర్వేషన్ చట్టం రూపం దాల్చినా అమలు కోసం 2029 ఎన్నికల వరకూ వేచిచూడాలి. 'నారీశక్తి వందన్ అదినియమ్' పేరిట రూపొందించిన ఈ బిల్లును ఇటీవల నిర్వహించిన ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఉభయ సభలూ ఆమోదించిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్ పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదని, అందుకే బిల్లులో అనేక ఆంక్షలు పెట్టారంటూ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్షాల సభ్యులు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మహిళా బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలని, ఇతర వెనుకబ డిన తరగతులకు (ఒబిసి) రిజర్వేష న్ కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిలో ఏ డిమాండ్‌కూ బిజెపి ప్రభుత్వం నుంచి కనీస స్పందన కూడా రాలేదు.


## జమిలి ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కావు..

### స్పష్టం చేసిన లా కమిషన్




న్యూఢిల్లీ, : ప్రజాపాలన ప్రతినిధి: జమిలి ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కావని లా కమిషన్ వర్గాలు స్పష్టం చేశాయి. 2024లో జమిలి ఎన్నికలు ఉండబోవని వెల్లడించాయి. రాజ్యాంగంలోని ప్రస్తుత చట్టాలను సవరించకుండా జమిలి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని కమిషన్ అభిప్రాయపడింది. గత బుధవారం జమిలి ఎన్నికలపై లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి నేతృత్వంలో కీలక సమావేశం నిర్వహించిన కమిషన్ ఒకేసారి లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై కసరత్తు చేసింది. జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణలపై కూడా చర్చించింది.జమిలి ఎన్నికలతో దేశ ప్రయోజనాలతో పాటు ప్రభుత్వ ఖజానా భారీగా ఆదా చేయవచ్చని లా కమిషన్ భావించింది. తరచూ ఎన్నికల కారణంగా ఓటర్లలో నిరాసక్తత ఏర్పడుతుందని, ఐదేళ్లకు ఓసారి ఎన్నికలు నిర్వహిస్తే పోలింగ్ శాతం కూడా మెరుగుపడుతుందని లా కమిషన్ భావిస్తోంది. జమిలి అంశాలపై లోతుగా, సుదీర్ఘంగా చర్చించి వివిధ సిఫార్సులతో కూడిన 22వ నివేదికను కేంద్రానికి అందించనుంది. ఆమేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 83, 85, 172, 174, 356లో సవరణలపై కసరత్తు చేస్తోంది.జమిలి ఎన్నికల కోసం చేపట్టాల్సిన రాజ్యాంగ సవరణలపై నివేదికలో సూచనలిస్తామని శుక్రవారం లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థీ స్పష్టం చేశారు. త్వరలోనే జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ఆయన వెల్లడించారు. జమిలి ఎన్నికలపై 2022 డిసెంబర్‌లోనే లా కమిషన్ ఆరు ప్రశ్నలతో అభిప్రాయ సేకరణ చేపట్టింది. జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు, ఎన్నికల కమిషన్, బ్యూరోక్రాట్లు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాన్నీ తీసుకుంది.

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ వాయిదా




అమరావతి : ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వచ్చే నెల 3కి వాయిదా వేసింది ఏపీ హైకోర్ట్. ఈ పిటిషన్‌పై చంద్రబాబు తరపున సిద్ధార్థ్ లూథ్రా, సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. రింగ్ రోడ్ మార్గంలో లింగమనేనికి భారీగా భూములు వున్నాయని శ్రీరామ్ వాదించారు. లింగమనేని భూముల పక్కనుంచి రోడ్ వెళ్లేలా అలైన్‌మెంట్ మార్పులు చేశాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలైన్‌మెంట్ మార్పు తర్వాత లింగమనేని భూముల విలువ భారీగా పెరిగిందని.. లింగమనేని, హెరిటేజ్ సంస్థలు భూ అక్రమాలకు పాల్పడ్డాయని శ్రీరామ్ వాదించారు. భువనేశ్వరి అకౌంట్ నుంచి అద్దెను చెల్లించారని సిద్ధార్థ్ లూథ్రా వాదించారు. చంద్రబాబు, భువనేశ్వరికి 91 నోటీసు ఇవ్వొచ్చు కదా అని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై కేసులు పెట్టారని సిద్ధార్థ్ లూథ్రా వాదించారు.

## విపక్ష ఇండియా కూటమిలో కొనసాగుతాం: అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ప్రజాపాలన ప్రతినిధి: విపక్ష ఇండియా కూటమి నుంచి తాము వైదొలిగేది లేదని విపక్ష కూటమిలో కొనసాగుతామని, సంకీర్ణ ధర్మానికి కట్టుబడి ఉంటామని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ సమన్వయకర్త అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తడంతో ఇండియా విపక్ష కూటమిలో సమస్యలు ఎదురవుతాయనే వార్తల నేపథ్యంలో కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 2015 డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా అరెస్ట్‌తో పంజాబ్‌లో పాలక ఆప్, కాంగ్రెస్‌ల మధ్య డైలాగ్ వార్ ముదిరింది. విపక్ష కూటమిలో భాగస్వామ్య పార్టీల మధ్య వైరం కూటమిలో కుంపట్లు రాజేస్తుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఆప్ తోసిపుచ్చుతూ రాజకీయ కక్షతో కాంగ్రెస్ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయలేదని, చట్ట నిబంధనలకు అనుగుణంగానే ఆయనను అరెస్ట్ చేశారని పేర్కొంది. ఇక విపక్ష ఇండియా కూటమిలో కొనసాగుతామని ప్రకటించిన కేజ్రీవాల్ త్వరలో సీట్ల సర్దుబాటు ఫార్ములా ఖరారవుతుందని అన్నారు. దేశ ప్రజలందరూ తామే ప్రధాని అనుకునే కార్యాచరణతో తాము ముందుకెళతామని, తాము ప్రజలను సాధికారికంగా తయారుచేస్తామని, ఓ వ్యక్తి సాధికారత తమకు అవసరం లేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

INDIA
జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**పేరాల ఎ.ఆర్.ఎం. హైస్కూల్ హెచ్ఎం. బి.సాల్మన్**





చీరాల, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షిం చాలని, పేరాల ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సా ల్మన్ అన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో, స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా,నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో- ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి పర్యవేక్షణలో, ట్రీ ఫౌం డేషన్ ప్రతినిధి శవనం చంద్రా రెడ్డి సౌజన్యంతో, నిర్వహించిన మొక్కల పెంపకం పై అవగాహ నా సదస్సులో హెచ్ ఎం. బి. సాల్మన్ ముఖ్య అతిథిగా పాల్గొ ని పర్యావరణ పరిరక్షణకు, మొక్కల పెంపకం ఆవశ్యకతపై వివరించారు. నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో- ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి శవనం చంద్రారెడ్డి లు మాట్లాడుతూ, మొక్కలు పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణా నికి ఏ విధమైన ఉపయోగాలు కలుగుతాయో, అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు అందరూ తమ ఇంటి పరిసరాల్లో, పొలాల్లో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు, తమవంతు సహ కారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం ద్వారా, కాలుష్యాన్ని నియం త్రించవచ్చున్నారు.కార్యక్రమం లో, హెచ్ ఎం. బి.సాల్మన్, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో- ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి శవనం చంద్రారెడ్డి, ఉపాధ్యా య, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై కార్తీక్ దేశ పర్యటన స్ఫూర్తి దాయకం



చీరాల, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : ద్విచక్రవాహనంపై దేశం మొత్తం పర్యటించి,గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధిం చేందుకు, కృషి చేయడం చిన్న విషయం కాదని, ఆయనను సన్మానించడం యువతకు స్ఫూర్తి దాయకమని, మున్సిప ల్ కో - ఆప్షన్ సభ్యులు, ప్రము ఖ క్రీడాకారులు హ్యూమయూ న్ కబీర్ అన్నారు.దేశ పర్యట నలో గిన్నిస్ రికార్డు సాధించేం దుకు, కృషి చేసే క్రమంలో చీరా ల చేరుకున్న వెంకట కార్తీక్ ను,చీరాల గడియార స్తంభం సెంట ర్లో, కబీర్ నేతృత్వంలో పలు రంగాల ప్రతినిధులు కార్తీక్ ను ఘనంగా సన్మానించారు.కార్య క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, నెల్లూరు కు చెందిన వెంకట కార్తీక్ ఫిబ్రవరి 2022లో, ద్విచక్ర వాహనంతో దేశం మొత్తం 580 రోజులలో, 135వేల కిలోమీటర్లు పర్యటిం చేలా, ప్రణాళిక సిద్ధం చేసుకొని, విజయవంతంగా పూర్తి చేశార ని, దేశం మొత్తం పర్యటించి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకునేందు కు దరఖాస్తు చేసుకున్నారన్నా రు. ఇటువంటి యువతను సన్మానించడం వలన, ఉ న్నత లక్ష్యాలు గల యువతను ప్రోత్సహించినట్లేనని, ప్రతి ఒక్కరు ఉ న్నత లక్ష్యం కలిగి, కృషి చేయాలని అన్నారు.తదనంతరం వెంకట కార్తీక్ మాట్లాడుతూ, నేటి యువత సమాజంలోని చిన్న చిన్న సమ స్యలకు, ఆత్మహత్యలు చేసుకో వడం సమంజసం కాదని, సమ స్య ఎంత పెద్దదైనా పెద్దలతో, కుటుంబ సభ్యులతో చర్చించి పరిష్కారమార్గాలు చూడాలని, ఈ విషయాలను యువతకు తెలుపుతూ, తన పర్యటన సాగిందన్నారు.కార్యక్రమంలో కబీర్, దేగల చిన్న, మోహన్ ఆనంద్, తదితరులు పాల్గొ న్నారు.

## గుండెపోటు వచ్చినప్పుడు మొదటిగంట కీలకం




చీరాల, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : గుండెపోటు వచ్చిన ప్పుడు మొదటి గంట ఎంతో అమూల్యమని, వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకుని, చికిత్స అందించేలా చేయడం ద్వారా, ప్రాణాపాయం తప్పించవచ్చని, ప్రముఖ షుగర్, జనరల్ ఫిజీషి యన్ డాక్టర్ కందుల శ్రావణ్ కు మార్ రెడ్డి అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో, హాస్పిటల్ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్. తాడివల స. దేవరాజు పర్యవేక్షణలో, నిర్వహించిన ఉచిత వైద్య శిబి రానికి, విశేష స్పందన లభించిం ది. తొలుత గుండె జబ్బుల పై ప్రజలకు అవ గాహనా సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా, డాక్టర్ కందుల శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ గుండె జబ్బులపై అవగాహన కలిగి ఉండాలని , గుండె జబ్బు లను నిర్లక్ష్యం చేయకూడదని, ఛాతీలో మంట, నొప్పి వస్తే, నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే ఈసీజీ తీయించుకోవాలని షుగర్, బిపి ఉన్నవారు, సంవ త్సరానికి ఒకసారి ఎకో టెస్ట్, టిఎంటి చేయించుకోవాలని, సూచించారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు, గుండె జబ్బు లకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో, 60 మందికి, ఈ సి జీ, రక్త పరీక్షలు చేసి, వారికి వైద్య సూచనలు, సలహాలను అందించారని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు తెలిపారు.కార్యక్రమంలో ఎము కల స్పెషలిస్ట్ డాక్టర్ చైతన్య చౌదరి, డాక్టర్ నరేష్, డాక్టర్ కుమార్, జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ముగ్గురు దొంగలు అరెస్ట్, బంగారం నగదు స్వాధీనం: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లాలోని 5 పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన 7 దొంగతనం కేసులను చేదించి,నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేసిన సత్తెనపల్లి పోలీసులు.ఈ నందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నకరికల్లు గ్రామము, మండలంలో గల ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే షేక్ జైనబ్,మహ్మద్ గౌస్ కోడలు డెలివరీ కొరకు నరసరావుపేట హాస్పటల్ కు ఇంటికి తాళం వేసి వెళ్ళగా ఎక్కులూరి నరేష్, రుద్రాల సురేష్, మహంకాళి గణేష్ సమయములో కారు రోడ్డుమీద ఆపి, పిర్యాది ఇంటి వద్దకు వచ్చి ఆ ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి, ఆ ఇంటి చుట్టూ తిరిగి అక్కడ ఎవరూ లేరని నిర్ధారించుకుని,మహంకాళి గణేష్ తో కల్సి ఆ ఇంటికి వద్దకు వచ్చి వారి వెంట తెచ్చుకున్న స్క్రూ డ్రైవర్ తో ఇంటి తాళంను పగలగొట్టి బెడ్ రూమ్ లో ఉన్న రెండు బీరువాలను స్క్రూ డ్రైవర్ తో ఓపెన్ చేసి అందులో లాకర్ లలో ఉన్న 150.66 గ్రాముల బంగారం.7,లక్షల 50 వేల నగదును తీసుకొని వెళ్ళినారు.ముద్దాయిలు ముగ్గురు ఒకే గ్రామమునకు చెందిన వారు మరియు స్నేహితులు, వారిలో రుద్రాల సురేష్, మహంకాళి గణేష్ గతములో అనేక దొంగతనాలు చేసి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లి వచ్చినారు. ఎక్కులూరి నరేష్ కారు డ్రైవర్, ముగ్గురు మాట్లాడుకుని దొంగతనాలు చేయాలి అని అనుకుని,గురజాలకు చెందిన పద్మం శ్రీనివాసరావు వద్ద కార్ ను బాడుగకు తీసుకుని ముగ్గురు వెళ్లి,ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లను దొంగతనానికి ఎంచుకున్నారన్నారు. సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్యకు వచ్చిన సమాచారం మేరకు నకరికల్లు ఎసై బాలకృష్ణ సిబ్బందితో కలిసి కారెంపూడి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముద్దాయిలు ముగ్గురు కారెంపూడి వైపు నుండి నకరికల్లు వైపు వస్తుండగా పోలీసులు వాహన తనికీలను చూసి కార్ ను వెనుకకు తిప్పుకొని పారిపోవుతుండగా ముద్దాయిలను పట్టుకొని మధ్యవర్తుల సమక్షంలో విడివిడిగా విచారించగా 7 నేరములను ఒప్పుకొన్నారు.నిండిటులను అరెస్టుచేసి రిమాండ్ కు పంపించారు. తక్కువ సమయంలో ముద్దాయిలను పట్టుకొని నగదు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీరవిశంకర్ రెడ్డి, సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ,సిఐ ప్రేమయ్య,ఎసై బాలకృష్ణ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం దేశానికే తలమానికం

**వైఎస్సార్ సిపి చీరాల నియో జకవర్గ ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు**

**ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ను నెల కొల్పటమే జగనన్న లక్ష్యం**

**పేదవారికి సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ధ్యేయం**




చీరాల, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ను నెలకొల్పటమే లక్ష్యంగా, పేదవారికి సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం దేశానికే తలమానికమని, వైఎస్సార్ సిపి చీరాల నియో జకవర్గ ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు అన్నారు.చీరాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన, జగనన్న ఆరోగ్య సురక్ష అవగాహనా సదస్సులో, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి వెంకటేష్ మాట్లాడు తూ, ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి ఒక్క రి ఆరోగ్యమే లక్ష్యంగా, క్షేత్ర స్థాయి నిశ్శబ్ద విప్లవంలా, జరు గుతున్న జగనన్న ఆరోగ్య సుర క్ష కార్యక్రమం, దేశానికే తలమా నికంగా నిలుస్తుందన్నారు. ప్రజ లకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు,ముఖ్య మంత్రి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి, ప్రాథమిక వైద్య పరీక్షలను నిర్వహించి, అనారోగ్య సమ స్యలను గుర్తించి, వారికి ఉచి తంగా వైద్యం అందించడంతో పాటు, సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ప్రధ మ లక్ష్యమన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ జంజనం. శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ బోనిగల జైస న్ బాబు,అర్బన్ ఫైనాన్స్ డైరె క్టర్ గవిని శ్రీనివాసరావు,చీరాల పట్టణం-1 అధ్యక్షులు కొంద్రు బాబ్జీ, చీరాల పట్టణం-2 అధ్య క్షులు గుంటూరు మాధవరావు, చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి,వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జెసిఎస్ మండల ఇంచార్జీలు పట్టణం-1 కోలా శివ,పట్టణం-2 దాసరి రామకృ ష్ణ, చీరాల మండలం బుర్ల సాంబశివరావు, వేటపాలెం మండలం లేళ్ల శ్రీధర్, చీరాల, వేటపాలెం మండలాల నాయ కులు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ హోదా ల్లో ఉన్న నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పేదలకు అండగా నిలవటమే జె.సి.ఐ.పార్టీలక్ష్యం.

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జె.సి.ఐ. పార్టీ ఎన్నికల కో- ఆర్డినేటర్ శీలం వెంకటేశ్వర్లు**



చీరాల, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : పెత్తందారులకు, ధనిక వర్గాలకు జీ హుజూర్ అంటూ, ఊడిగం చేయాల్సిన అవసరం లేకుండా, అన్ని వర్గాల పేదలకు అండగా నిలబడటమే లక్ష్యం గా, వారి సమస్యల పరిష్కార మే ధ్యేయంగా, వారందరి ఆత్మాభిమానాన్ని కాపాడటమే నినాదంగా, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక (జె.సి.ఐ) పార్టీ ఆవిర్భవించిందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జె.సి.ఐ. పార్టీ ఎన్నికల కో- ఆర్డినేటర్ శీలం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. చీరాల మండలం తోటవారి పాలెం పంచాయతీ పరిధిలోని, బండారు కాలనీ వీరయ్య నగర్ లోని, పార్టీ క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జె సి ఐ పి ఎన్నికల కో- ఆర్డినేటర్ శీలం వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, జె సి ఐ పార్టీ పేదల కోస మే పుట్టిన పార్టీ అని, బి సి, ఎస్.సి.,ఎస్.టి., ముస్లిం, మైనారిటీ, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు, రాజకీయా ల్లో గాని, విద్యలో, ఉ ద్యోగాలు , వ్యాపారాల్లో గాని, ఎటువంటి అవకాశాలు లేకుండా చేసి, పేద వారిని మరింత పేదరికంలో, నెట్టి వేస్తున్నారన్నారు. ధనికు లు అధికారాన్ని వాళ్ళ చేతుల్లో పెట్టుకొని, రాష్ట్ర సంపదను దోచుకుంటూ, పేద వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ లను, రాజ్యాధికారంలో భాగ స్వాములను చేస్తేనే, పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. ఈ పెత్తందారులకు, ధనికవర్గా లకు జీ హుజూర్ అంటూ, ఊ డిగం చేయాల్సిన అవసరం లేదని, బడుగు, బలహీన వర్గాల కోసం, బీసీలకు, అన్ని వర్గాల పేద వాళ్ళకు అండగా నిలిచేందుకే, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ (జే.సి. ఐ. పి)ని స్థాపించామన్నారు. ఈ పార్టీ పేదల కోసమే పని చేస్తుందని, సమ సమాజ స్థాప న కోసం, పేదరిక నిర్మూలన కోసం, జనాభా దామాషా ప్రకారం అందరికీ అవకాశాల కోసం, అవినీతికి వ్యతిరేకంగా, నీతి వంతమైన, చట్టబద్ధంగా, భయం, పక్షపాతం లేకుండా, ప్రశాంతమైన జీవన విధానం కోసమే, జె సి ఐ పార్టీ నిరంత రం ప్రజల తరఫున పోరాడు తుందని అన్నారు. సమావేశం లో జె.సి.ఐ. పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు రంగారా వు, ఎస్సీ సెల్ బాపట్ల జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా జె సిఐపి నాయకులు సాదు లక్ష్మ య్య, వి.రమణ, వంగర శివ తదితర నాయకులు పాల్గొన్నా రు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వాడ వాడలా విజయ వంతం చేయాలని పిలుపునిచ్చిన అవంతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం లో గల జీవియంసి వార్డు లలో ప్రతీ పంచాయతీ లలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లు ఏర్పాటు చేసి ప్రతీ పేద మధ్యతరగతి ప్రజల అనారోగ్య సమస్యలు పరిష్కారం చేసి ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందేలా చేయాలని వార్డు కార్పోరేటర్ - వార్డు ఇంచార్జ్ - వార్డు ప్రెసిడెంట్ - మూడు మండలాల యంపిపి - జెడ్పిటిసి - వైస్ యంపిపి - సర్పంచ్ - యంపిటిసి - సచివాలయం ఇంచార్జ్ - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - ముఖ్య నాయకులు కు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు పిలుపు ఇవ్వడం జరిగింది.

## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పౌర్ణమి పూజలు



ప్రజాపాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం లో పల్లేరు కాయల కోన లో వెలసిన ఆత్మ లింగేశ్వర స్వామికి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించి స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదలను అందజేశారు. భక్తులకు ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మోహన్ నాయుడు, ఎన్ఆర్ఐ భాస్కర్ రెడ్డి ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దం నాటి సమస్యకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం



ప్రజాపాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం లో నియోజకవర్గంలోని నాలుగు మండల ప్రజల కలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి నెరవేర్చారని ఉడమలకుర్తి సర్పంచ్ చిట్టి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయం గేట్లు ఎత్తితే కుశస్థలి నదిలో ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో గతంలో పలువురు గల్లంతయ్యే వారిని అన్నారు. ఈ ప్రాంతంలో వంతెన నిర్మిస్తే నాలుగు మండలాలకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లి విన్నవించుకున్నామని అన్నారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 27 కోట్ల రూపాయలు వంతెనకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయనందరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, కాలప్ప, బాబు ,మనీ నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దాలి: వేటపాలెం ఈవోఆర్డి సజ్జా.శ్రీలక్ష్మి

**వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో**

**అంగన్వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్ల పంపిణి**

వేటపాలెం, సెప్టెంబర్ 29, ప్రజా పాలన : పూర్వ ప్రాథమిక విద్య కు ప్రాధాన్యత నిచ్చి, చిన్నారు లను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని, ఈవోఆర్డి సజ్జా. శ్రీ లక్ష్మి,అంగన్వాడి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, పంది ళ్ల పల్లి, దేశాయిపేట సెక్టార్ ల లో ఉన్న 47 అంగన్వాడీ సెంట ర్లకు, వాటర్ క్యాన్లను బహుక రించారు. శుక్రవారం బేసిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగం గా, వాటర్ క్యాన్లను అందజే శామని, రోటరీ అధ్యక్షులు మోహన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా దేశాయిపేటకు చెందిన అంగన్ వాడి కార్యకర్త లు, పౌష్టికాహార పదార్థాలను తయారు చేసుకొని ప్రదర్శించా రు. కార్యక్రమంలో రోటరీ అధ్య క్షులు బట్టా మోహనరావు, కా ర్యదర్శి ఏవి సురేష్, కోశాధికారి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారామ్, ఐసిడి ఎస్ సూపర్వైజర్లు సజ్జా పుష్ప వల్లి, సజ్జా లీలావతి, రోటరీ సభ్యులు ప్రత్తి వెంకట సుబ్బా రావు, నున్నా నాగేంద్రరావు, కొత్త వాసు, ఎస్ శివరామకృష్ణ, బండారు రాజేష్, బాబూరావు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొ న్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా ఆరెకూటి.శ్రీనివాస్ రెడ్డి నియామకం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 29( ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా/ నరసరావుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులుగా నరసరావుపేట న్యాయవాది ఆరెకూటి శ్రీనివాసరెడ్డి ని నియమించినందుకు ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, పెద్దలు గౌరవ పార్లమెంట్ సభ్యులు విజయ సాయి రెడ్డి కి, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి మరియు పల్నాడు జిల్లా శాసనసభ్యులు అందరికీ మరియు స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ అయిన ఎం.మనోహర్ రెడ్డి మరియు శ్రీనివాసరెడ్డి మరియు పోలురి వెంకటరెడ్డి గారికి, హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన మన ప్రియతమ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి జూనియర్ మరియు సీనియర్ న్యాయవాదులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన పల్నాడు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ ఆరెకూటి శ్రీనివాసరెడ్డి , లీగల్ సెల్ సీనియర్ సభ్యులైన వై. సీతారాం రెడ్డి , ఆర్.శ్రీనివాసరావు , ఎం. షరీఫ్ , కళ్ళం శ్రీనివాసరెడ్డి , మల్లెల అశోక్ మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా మహా వృక్షాలు నరికి వేత

## విలువైన కలప అమ్ముకుంటున్న వైనం

మచిలీపట్నం సెప్టెంబర్ 29 ప్రజాపాలన :ఎండ వాన గాలి కి అందరికీ నీడనీ ఇస్తుంది వర్గ లింగ బేధం చూడకుండా అందరికీ ఉచితంగా ప్రాణవాయువును అందిస్తోంది. దాదాపు 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రభుత్వ స్థలంలో ఉన్న మహా వృక్షం ఎటువంటి పర్మిషన్ లేకుండా నరికి వేశారు. దానిని వచ్చిన కలప నీ సైతం అమ్మిన ఘటన మచిలీపట్నంలో చోటుచేసుకుంది సేకరించిన వివరాలు ప్రకారం శుక్రవారం పదో డివిజన్ పరిధిలో ఉన్న జిల్లా కోర్ట్ సెంటర్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో ఉన్న 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మహా వృక్షాన్ని తొలగించారు. జీవకోటి మనుగడకు ఆక్సిజన్ అవసరం పర్యావరణంలో మానవులు జీవించటానికి ఆక్సిజన్ ముఖ్యమైన వాయువు. ఆక్సిజన్ చెట్లు ఉత్పత్తి చేస్తాయి. నగరంలో కాలుష్యం ఎక్కువగా ఉండటం తో చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తాయి. కాలుష్యమైన గాలిని శుద్ధి చేసి చెట్లు ప్రాణవాయువును ఉత్పత్తి చేస్తాయి. నగరంలో ఉన్న ఈ అతిపెద్ద చెట్టు రోజుకి దాదాపు మూడువేల గ్రాములు పైబడి ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న చెట్లు ప్రజలందరికీ సంబంధించినవి. బందర్ లో జిల్లా కోర్టు సెంటర్లో ఉన్న పురాతన వృక్షాన్ని తొలగించడానికి ఏ ప్రభుత్వ అధికారి పర్మిషన్లు ఇచ్చారు అనే సందేహం ప్రజలందరిలో తలెత్తుతుంది. వృక్షాన్ని తొలగించడానికి పర్మిషన్లు ఉన్నాయా లేవా అనే సందేహాలు కూడా లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ కు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వృక్షాలను తొలగించాలంటే కచ్చితంగా ప్రభుత్వం అనుమతి పొందాలి లేదంటే వృక్షాలు తొలగించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తారు. అలాంటి చట్టాలే ఆంధ్రప్రదేశ్ లో కొనసాగించాలని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. ప్రతిరోజు ఒక చిన్న చెట్టు సగటున దాదాపు 500 గ్రాములు ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుంది. అలాంటిది ఒక మహా వృక్షం రోజుకు ఎంత ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందో వెలకట్టలేనిది.

ఆక్సిజన్ ఉత్పత్తి చేసి కార్బన్డయాక్సైడ్ రహిత పట్టణంగా తన భాగస్వామ్యని నమోదు చేసుకున్న ఈ మహా వృక్షం ఏ కారణం లేకుండా తొలగించారు. ఇటీవల కాలంలో నాయుడు బట్టి సెంటర్ల గాలి వానలకి ఒక మహా వృక్షం నేలకొరిగితే ప్రకృతి ప్రేమికులు దాన్ని తిరిగి అదే స్థానంలో ఉంచడానికి సొంత డబ్బులు ఖర్చు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అటవీ శాఖ అధికారులు ప్రతి సంవత్సరం వన మహోత్సవం వారోత్సవాలు



నిర్వహిస్తారు. ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి మొక్కలను చెట్లను వృక్షాలను పెంచమని చెప్తూ ఉంటారు. మచిలీపట్నంలో ఉన్న కొంతమంది వ్యక్తులు మహా వృక్షం తొలగించడమే కాకుండా కాకుండా విలువైన కలపను ప్రైవేటు వ్యక్తులు అమ్ముకోవటం ఏంటి అని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలలో ఉన్న మహా వృక్షం పర్మిషన్ లేకుండా ఇస్తాను సారం నరికి వేస్తున్న ప్రైవేటు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

## మనసున్న మహారాజు కృష్ణంరాజు



ఉండి, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డ, మనసున్న మహారాజు రెబల్ స్టార్ కృష్ణంరాజు అని కృష్ణంరాజు ఫాన్స్ అసోసియేషన్ నాయకులు గాదిరాజు వెంకటేశ్వరరాజు, పి.వి రామరాజులు అన్నారు. సినీహీరో రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉండి మండలం మహాదేవపట్నం గ్రామంలోని సన్ రైజ్ పౌండేషన్ వయోవృద్ధుల ఆశ్రమంలో కృష్ణంరాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణంరాజు ఏపాత్రలో అయినా ఇట్టే ఒదిగి పోయేవారని అభిమానుల గుండెల్లో రెబల్ స్టార్ గా నిలిచిపోయారని అన్నారు. బుద్ధరాజు బలరామరాజు, కొమ్మన నాగబాబులు మాట్లాడుతూ కృష్ణంరాజు కేంద్రమంత్రిగా నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించిన మహానుభావుడని కొనియాడారు. గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ చిలక గోరింక చిత్రం నుండి ఈమధ్య విడుదలైన రాధేశ్యామ్ సినిమా వరకు అనేక చిత్రాలలో నటించి రెబల్ స్టార్ గా ప్రేక్షకుల మదిలో నిలిచి పోయారని అన్నారు. ఈ సందర్భంగా వయో వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యర్రా విక్రమ్, అడబాల శివ, వేగేశ్న అనంతలక్ష్మి, పెన్మెత్స రంగ ప్రసాదరాజు, కేంద్రం నిర్వాహకులు సైపరాజు వాణి, ఉప్పల పాటి ఇందిర తదితరులు పాల్గొన్నారు. సుమారు ముప్పై మంది వృద్ధులకు ఆహారాన్ని పంపిణీ చేశారు.

## సంక్షేమ పథకాల్లోని నగదు మొత్తాన్ని వృధా చేయక, ఆ సొమ్మును ఫలవంతంగా ఉపయోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ పి.రాజబాబు

మచిలీపట్నం సెప్టెంబర్ 29 ప్రజాపాలన : కృష్ణాజిల్లాలో వైయస్సార్ వాహన మిత్ర పథకం ఐదవ విడత ఆర్థిక సహాయం 10,609 మంది లబ్ధిదారులకు రూ.10.60 కోట్లు ఏ కుటుంబం అయితే, ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల్లోని నగదు మొత్తాన్ని వృధా చేయక, ఆ సొమ్మును ఫలవంతంగా ఉపయోగించుకుంటుందో వారు తప్పక అభివృద్ధిలోనికి వస్తారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో వైయస్సార్ వాహన మిత్ర ఐదవ విడత కార్యక్రమం కలెక్టరెట్ లోని స్పందన సమావేశపు మందిరంలో కృష్ణాజిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, గత ఏడాది తాను విశాఖపట్నంలో ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా పనిచేసినప్పుడు వైఎస్సార్ వాహన మిత్ర నాలుగవ విడత




కార్యక్రమంలో పాల్గొన్నట్లు జ్ఞాపకం చేసుకున్నారు ఎంతో గొప్ప కార్యక్రమాన్ని 2019 లో గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారని, ఆటో డ్రైవర్లు, క్యాబ్ , మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా చేయూత అందించేందుకు రూ. 10 వేలు ఇస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐదవ విడత ఆర్థిక సహాయాన్న విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి విడుదల చేయనున్నారని తెలిపారు. తెలిపారు. కుటుంబ అవసరాలకు లేదా వేరే ఇతర ఖర్చులకు వైయస్సార్ వాహన మిత్ర మొత్తాన్ని ఖర్చు పెడితే ఇది మిగులుగా ఏమాత్రం కనబడదని, ఆ నగదును సక్రమంగా వినియోగిస్తూ ఎప్పటికప్పుడు ట్రాన్స్ పోర్ట్ రెగ్యులైజేషన్స్, సమయానికి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవడం, అలాగే వెహికల్ ఫిట్నెస్ సక్రమంగా నిర్వహించుకుంటే, ప్రభుత్వం అందించే వైయస్సార్ వాహన మిత్ర పథకం తాలూకా పదివేల రూపాయలు మిగులుగా కనపడతాయని, వాహనం సరిగా ఉంటే జరిమానాలు చెల్లించే పరిస్థితి సైతం తగ్గిపోతుందన్నారు. కృష్ణాజిల్లాలో వైయస్సార్ వాహన మిత్ర పథకం ఐదవ విడత ఆర్థిక సహాయం 10,609 మంది లబ్ధిదారులకు రూ.10.60 కోట్లు ఖాతాలకు జమచేయడం జరుగుతుందని కలెక్టర్ రాజాబాబు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు అతిధులతో కలిసి నమూనా చెక్కును, గౌరవ ముఖ్యమంత్రి సంతకంతో పంపిన సందేశం పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. 2019 అక్టోబర్ 4న ప్రవేశపెట్టిన ఈ పథకం క్రింద ఉమ్మడి జిల్లాలో 2019-20సం.లో 26,701 మంది లబ్ధిదారులకు రూ.28.70 కోట్లు, 2020-21లో కోవిడ్ పరిస్థితి కారణంగా లబ్ధిదారులకు జీవనోపాది కోల్పోవడాన్ని దృష్టిలో ఉంచుకుని 4 నెలలు ముందుగానే 29,965 మందికి రూ.29.97 కోట్లు,2021-22లో 27,165 మంది లబ్ధిదారులకు రూ.27.16 కోట్లు అందజేయడం జరిగింది. నాలుగో విడతగా 2022-23 సం.లో వాహన మిత్ర పథకం ద్వారా 10,292 మందికి రూ.10.29 కోట్లు, ఐదవ విడతగా 2023-24 సం.లో వాహన మిత్ర పథకం ద్వారా 10,607 మంది లబ్ధిదారులకు రూ.10.60 కోట్లు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, వైయస్సార్ వాహన మిత్ర ఐదవ విడతగా నేడు విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి రాష్ట్రంలో 2,75,931 నుంచి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున రూ.275.93 కోట్ల ఆర్థిక సాయం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో విడిదల చేశారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి సాహసించని గొప్ప నిర్ణయాలు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకోవడం సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ శీలం భారతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఆర్ కె ప్రసాద్, డి టి వో సీతాపతి రావు, ఏ.వో. కవిత మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు పలువురు ఆటో, టాక్సీ డ్రైవర్లు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి వెనక బండి కట్టి బుజ్జి బుజ్జి గణపయ్యలతో ఊరేగింపు





కారంపూడి... సెప్టెంబర్29.. .ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని వినాయక చవిత సందర్భంగా 11 రోజులపాటు పూజల అందుకున్న బుజ్జి బుజ్జి గణపయ్యలను కర్నాటి గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బండి వెనక బండి కట్టి 11 వినాయకుడి విగ్రహాలను ఊరోగింపులో మేళ తాళాలు నడుమ కోలాటంతో ప్రజలకు ఆకర్షణంగా ఉంది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొఖమాటం శివ బాబు జన్మదిన వేడుకలు



కారంపూడి... సెప్టెంబర్29. .ప్రజాపాలన.. ప్రతినిధి..: పట్టణానికి చెందిన మొఖమటం సాంబశివరావు కుమరిగార్ల కుమారుడు శివ ఆటో మొబైల్స్ ఆయిల్ స్టోర్ యజమాని మొఖమటం శివ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాథ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వృద్ధులకు వారి ఆర్థిక సహకారంతో ఉదయం పూట అల్పాహారం మధ్యాహ్నం పూట అన్నదాన కార్యక్రమం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో శివ బాబు గారి తల్లి గారు కుమారి శివ బాబు సతీమణి సుభాషిణి, కుమారులు సాంబశివరావు, ప్రణయ్ పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో పురాతన నాణేలు, స్టాంపులు, దేశాల కరెన్సీ నోట్లు ప్రదర్శన



గుంటూరు జిల్లా .గుంటూరు. సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి.): గుంటూరు, ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ పాఠశాల వేదికగా ప్రతి ఏటా నిర్వహించినట్లే ఈ ఏడాది కూడా పురాతన నాణేలు, స్టాంపులు, దేశాల కరెన్సీ నోట్లు ప్రదర్శన నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే విశ్రాంత ఉద్యోగి ఎం. వి. యస్ ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది సేకరించిన.. 100 దేశాల కరెన్సీ నోట్లు, 20దేశాల వెండి నాణేలు, 60దేశాల్లో మహాత్మ గాంధీ కథతో ఉన్న స్టాంపులు, జంతువుల బొమ్మలున్న నాణేలు, స్వాతంత్ర్యం రాక మునుపు ఉన్న నాణేలు, ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖుల పేర్లతో వచ్చిన స్టాంపులు సేకరించి.. ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గుంటూరు డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ యలమందయ్య మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టఫీస్ వై. ముని చంద్రా రెడ్డి, పోస్ట్ మాస్టర్ వై. మాధవ రావు, విజ్ఞాన్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 30, సెప్టెంబరు 2023

## రైతు అనుకూల మార్కెట్ విధానాలు రావాలని పరితపించిన ఎంఎస్ స్వామినాథన్

భారత వ్యవసాయరంగంలో ఓ శకం ముగిసింది. ఆహారోత్పత్తిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు కారణమైన హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్(98) కన్నుమూశారు. ప్రపంచంలో ఆకలి, పేదరికం తగ్గించడానికి ఆయన ఆఖరి శ్వాస వరకు కృషిచేశారు. హరిత విప్లవం వల్ల కలిగిన కొన్ని దుష్ప్రభావాలను సరిదిద్దేందుకు 'సతత హరిత విప్లవం' తీసుకురావాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి, సమాజానికి హాని కలగని విధంగా పాడి పంటల ఉత్పత్తి పెరగాలని సూచించారు. రైతు అనుకూల మార్కెట్ విధానాలు రావాలని పరితపించారు. 1943లో బెంగాల్‌లో ఏర్పడిన కరువును కండ్లారా చూసిన స్వామినాథన్ చలించిపోయారు. స్వామి వివేకానంద, గాంధీజీ, రమణ మహర్షి బోధనలతో ప్రభావితమైన ఆయన దేశాన్ని ఆకలి నుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్యుడు కావాలన్న తన కోరికను మార్చుకొని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగులు వేశారు. ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ(ఐఏఆర్ఐ)లో పీజీ చేశాక యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఆలుగడ్డల జన్యు పరిణామంపై అధ్యయనం చేశారు. తర్వాత కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో పీహెచ్‌డీ పూర్తిచేశారు. 1954లో భారత్‌కు తిరిగొచ్చి ఐఏఆర్ఐలో శాస్త్రవేత్తగా చేరి తన పరిశోధనలు సాగించారు.నార్మన్ బోర్లాగ్ నేతృత్వంలో 1945లో మెక్సికో హరిత విప్లవాన్ని సాధించింది. ఈ విప్లవాన్ని ఇతర దేశాలకూ విస్తరించాలని రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ నిర్ణయించింది. అదే సమయంలో నార్మన్ బోర్లాగ్‌ను స్వామినాథన్ మన దేశానికి ఆహ్వానించారు. ప్రభుత్వపరంగా ఇబ్బందులున్నా.. మెక్సికో ప్రయోగశాల నుంచి గోధుమలను దిగుమతి చేసుకుని ప్రయోగాత్మకంగా పంజాబ్‌లో పండించారు. అవి మంచి దిగుబడి సాధించడంతో భారత్‌లో హరిత విప్లవానికి నాంది పలికారు. దేశంలో ఆహార కొరత తీర్చడానికి మేలైన వరి వంగడాలను స్వామినాథన్ సృష్టించారు. ఇతర దేశాలకు చెందిన మేలైన వరి వంగడాలను మన దేశంలో ప్రవేశపెట్టి, వాటి నుంచి కొత్త వంగడాలను సృష్టించారు. 1960,1970 దశకాల్లో స్వామినాథన్ చేసిన చేసిన కృషి వల్ల కరువు కోరల్లో ఉన్న భారత్‌లో అధిక దిగుబడినిచ్చే గోధుమ, వరి వంగడాల సాగు మొదలైంది. ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి భారతదేశం స్వయం సమృద్ధి సాధించింది. స్థానిక పరిస్థితులపై లోతైన అవగాహన ఉన్న స్వామినాథన్ ఆధునిక శాస్త్రీయ పద్ధతులను మిళితం చేసి దేశ వ్యవసాయరంగంపై పరిశోధనలు చేశారు. తద్వారా కొత్త వంగాడాలను సృష్టించి రైతుల ఆదాయ వృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పాటునందించారు. తన పరిశోధనలకు గుర్తింపుగా లభించిన వరల్డ్ ఫుడ్ ప్రైజ్ డబ్బుతో 1988లో చెన్నైలో ఎం.ఎస్.స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించి జీవిత చరమాంకం వరకు వ్యవసాయ పరిశోధనలను ప్రోత్సహిస్తూ వ్యవసాయరంగ అభివృద్ధి కోసం స్వామినాథన్ పరితపించారు. వివిధ అంతర్జాతీయ వ్యవసాయ, పర్యావరణ కార్యక్రమాలకు తన మేధస్సును అందించారు. వ్యవసాయంతో పాటు పర్యావరణ సమస్యలపైనా ఆయన దృష్టి సారించారు.టైమ్ మ్యాగజైన్ 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన 20 మంది ఆసియన్లలో స్వామినాథన్‌ను ఒకరిగా గుర్తించింది. రామన్ మెగసెసే (1971), పద్మభూషణ్ (1972), ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ అవార్డ్ ఆఫ్ సైన్స్ (1986), పద్మవిభూషణ్ (1989) తదితర పురస్కారాలెన్నో ఆయనను వరించాయి.1972 నుంచి 1979 వరకు ఐఏఆర్ఐకు ఆయన డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం సభ్యుడిగా, అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్‌గా, ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ద కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రీసోర్స్ సంస్థ అధ్యక్షుడిగా స్వామినాథన్ సేవలందించారు. ఇక్రిశాట్‌తో పాటు మరికొన్ని అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. చైనా, పాకిస్థాన్, శ్రీలంక, వియెత్నాం తదితర దేశాల పరిశోధనలకు సహకారం అందించారు. 46 పరిశోధనా పత్రాలను వెలువరించారు. 2007 నుంచి 2013 వరకు నామినేటెడ్ ఎంపీగా సేవలందించారు. ఆధునిక పద్ధతుల్లో అధిక దిగుబడి సాధ్యమని స్వామినాథన్ విశ్వసించారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాలంటే పంట ఉత్పత్తి వ్యయంపై కనీసం 150 శాతం అధికంగా ఆదాయం లభించేటట్టు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. వ్యవసాయం లాభసాటిగా మారినప్పుడే యువ రైతులు సేద్యంలో కొనసాగుతారని, కొత్తవారు ఆకర్షితులవుతారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విధానాల రూపకల్పనలో రైతులు, విధానకర్తల మధ్య తగినంత చర్చ జరగాలని కోరుకున్నారు. రైతుకు అనుకూలమైన మార్కెట్ విధానాలు అవసరమని.. అప్పుడే వారికి తగినంత ఆదాయం లభిస్తుందని చెప్పారు. హరిత విప్లవం కలిగిన కొన్ని దుష్ప్రభావాల పట్ల ఆయన ప్రతిస్పందిస్తూ 'సతత హరిత విప్లవం' తీసుకురావాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి, సమాజానికి హాని కలగనివిధంగా పాడి పంటల ఉత్పత్తి పెరగాలని సూచించారు.

# మూలవాసులదే ఇండియా..

ఇటీవల బిజెపి ప్రభుత్వం సంస్కృతీకరణలో భాగంగా నడుస్తుంది. దీనికి కారణం బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌ల వారికి భారతదేశ చరిత్ర తెలియకపోవడమే. నిజానికి భారత్ అనే పదం ప్రాచీనమైనవి కాదు. ప్రసిద్ధులైన చరిత్రకారులు డి.డి.కౌశాంబి, రొమిల్లా థాఫర్, ఆర్.ఎస్.శర్మా, ఝూ, బి.ఎస్ఎల్.హనుమంతరావు వంటి వారంతా తాము రాసిన చరిత్రకు "ఇండియన్ హిస్టరీ" అని పేరు పెట్టారు. మనం ఒకసారి ప్రపంచ దేశాలలో ఉన్న లైబ్రరీలను వీక్షిస్తే. ముఖ్యంగా లండన్ మ్యూజియం లైబ్రరీలో హిస్టరీ మీద ఒక శాఖ ఉంటుంది. కన్నెమెరా లైబ్రరీ దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందింది. ప్రపంచ దేశాల నుండి పరిశోధకులందరూ అక్కడికే వస్తారు. ఇండియన్ హిస్టరీ అండ్ కల్చర్ అనే ఒక పెద్ద శాఖ ఉంటుంది. అక్కడ ఇక మనం ప్రసిద్ధి చెందిన దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో మనం ఏ ప్రాంతానికి వెళ్ళినా ఇండియా అంటేనే అక్కడ మనకు స్పందిస్తారు. ఇది ముఖ్యంగా "భారత్" శబ్దం మనకు ఎక్కడా కనపడదు. యక్షులు, కింపురుషులు, గంధర్వులు భారతదేశంలో ప్రాచీన జాతులు. ఈనాటి దళితులు వారి వారసులు వారు నదీ దేవతలను సృష్టించారు. వెన్నెలను కూడ వారు ఆరాధించారు. ఈ ఋతువులు అన్నింటిని కనిపెట్టింది యక్షులే. భారతదేశ చరిత్రలో ఆర్యులు అంతకు ముందు ఉన్నటువంటి జాతుల యొక్క మొత్తం వారసత్వాన్ని తమదిగా చెప్పుకున్నారు. దళితులకు సంబంధించిన అనేక చారిత్రక అంశాలను ఆర్యులు సొంతం చేసుకున్నారు. దళితులు ఎక్కువగా భౌతాళకథలు చెప్పుకుంటారు. భైరవుడు, భేతాళుడు ఈ కథలన్ని దళితుల ఇళ్ళల్లో మారు మ్రోగుతున్నాయి. ఇండియన్ హిస్టరీ భారత్ పదం ఆవిర్భవించక ముందు 10 వేల సంవత్సరాల నాటిది. నాగరికతలకు సంబంధించిన అంశాలు, ఖండాల పరంగా వచ్చినపుడు మనది "సింధూ నాగరికత" అంటారు. సింధూ శబ్దం అతి ప్రాచీనమైనది. శబ్దాలన్నీ నాగరీకతల నుండే ఏర్పడ్డాయి. సింధూ, మెసపుటోమియో, నైలు నది నాగరికతలు ఏర్పడ్డాయి.. ఇండియాలో మానవ జాతుల వరిణామాలను మనం పరిశీలించినట్లయితే, మానవజాతి పరిణామానికి సంబంధించిన ప్రాచీన వరిణామ దశలన్నీ దళితుల్లో కనిపిస్తున్నాయి. మోర్గాన్ చెప్పినట్టు మానవజాతి పరిణామంలో జీవనోపాధి, ఆహారం, పాలనాంగం, ప్రభుత్వం, భాష, కుటుంబం, మతం, గృహనిర్మాణం, సంపద కీలకపాత్ర వహిస్తాయి. అయితే ఈ దశలన్నీ ఇప్పటికీ దళతుల జీవన విధానంలో మనకు దళిత జాతుల్లో ఉండడం వలన డా॥ బి.ఆర్.అంబేద్కర్ నిర్వచించినట్లు వీరు ఇండియన్స్ అనేది నిర్ధారణ అవుతుంది. ఇకపోతే హిందువుల మత సాహిత్యంలో 1) వేదాలు, 2) బ్రాహ్మణులు, 3) అరణ్యకాలు, 4) ఉపనిషత్తులు, 5) సూత్రాలు, 6) ఇతిహాసాలు, 7) స్మృతులు, 8) పురాణాలు వున్నాయి. ఆ తర్వాత మనకు కనబడేదేమిటంటే, వేద బ్రాహ్మణులు వేదాలకూ తమ ఇతర రకాల మత సాహిత్యానికీ మధ్య ప్రత్యేకత చూపాలని అభిప్రాయపడ్డారు. వేదాలను, ఇతర రకాల సాహిత్యం కంటే ఉన్నతమైనవిగా మాత్రమే కాకుండా పవిత్రమైనవిగాను తిరుగులేనివి గాను కూడా చేశారు. వేదాలు ప్రశ్నించరానివనే సిద్ధాంతాన్ని రూపొందించడంలో కొన్ని ప్రత్యేకతలు సృష్టించి తమ పవిత్ర రచనలను రెండు తరగతులుగా విభజించారు. అవి 1) శ్రుతులు, 2) శ్రుతేతరాలు. మొదటి భాగంలో ఈ సాహిత్యంలోని ఎనిమిది తరగతులలోను 1)సంహితలు, 2) బ్రాహ్మణాలు అనే రెండింటిని మాత్రమే చేర్చారు. మిగిలిన వాటిని శ్రుతే తరాలుగా వారు ప్రకటించారు. ఈ ప్రత్యేక విభేదాన్ని మొట్టమొదట ఎప్పుడూ చేశారో చెప్పడం సాధ్యం కాదు. అయితే, ఇంకా అతి ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే ఏ ప్రాతిపదిక మీద ఈ విభజన జరిగింది? అనేది. ఇతిహాసాలను, పురాణాలను ఎందుకు మినహాయించారు? అరణ్యకాలను, ఉపనిషత్తులను ఎందుకు మినహాయించారు? సూత్రాలను ఎందుకు మినహాయించారు? ఇతిహాసాలు పురాణాలను శ్రుతుల నుండి ఎందుకు వేరు చేశారో అర్థం చేసుకోవచ్చును. ఈ విభజన జరిగిన సమయంలో ఇవి మరీ ప్రాథమిక దశలో అభివృద్ధి చెందని దశలో ఉండి ఉండవచ్చును. బహుశ, బ్రాహ్మణాలలో వీటిని చేర్చి ఉంటారు అని అంబేద్కర్ చరిత్రకు మూలమైన నాగాలు, శాసనాలు, వ్రాత ప్రతులు వంటి వాటిని పేర్కొనకుండా కేవలం వేదాల మీద ఆధారపడి చరిత్రను, సంస్కృతిని నిర్మాంచాలనే సనాతన భావజాల కర్తలు కేవలం వేదాల దగ్గరే వాళ్ళు ఇండియన్ హిస్టరీ ఉందనుకుంటున్నారు. అందువల్లే వారు భారతదేశ చరిత్రను కుదించాలి అనుకుంటున్నారు. నిజానికి మానవ శాస్త్ర వరిణామాన్ననుసరించి మానవ శాస్త్రజ్ఞులు ఇండియా ప్రజలను ఆర్యులు, ద్రావిడులు, సిథియన్లు, మంగోలియన్లు వారి సాంకర్యముచే కలిగిన వారు అను ఐదు వర్గములుగా విభజించారు. ఆ విభజనను కాదని అనంతరము వెడిడ్(



ప్రాచీన భారతీయులు), మలనీడ్ (నల్లని భారతీయులు), ఇండిడ్ (క్రొత్త భారతీయులు) అను మూడు వర్గములుగా 'హొకనేట్' భారతీయులను సూచించెను. బి.ఎస్. గుహ 1931 జనాభా లెక్కల సేకరణ సందర్భమున చేసిన ఇండియా ప్రజల వర్గీకరణే అత్యాధునికమైనదని. గుహ క్రింది విధముగా భారతీయులను విభజించారు. 1) నార్డిక్ వర్గము (ఉత్తరప్రదేశ్, పంజాబ్) 2) ఆల్పి సెఫాల్, ఆర్మి నాయిడ్ (పశ్చిమ ఇండియా), 3) పేలియో మెటిరేనియన్లు (దక్షిణ ఇండియా) 4) ప్రోటో ఆస్ట్రలాయిడ్ (దక్కన్‌లోని ఆదిమ జాతులవారు), 5) మంగోలాయిడ్ (అస్సాం, నీఫా ప్రాంతము, టిబెట్, బర్మా సరిహద్దు ప్రాంతములు) 6) నీగ్రిటోలు (దక్షిణ ఇండియా ఆదిమ జాతులలోని కాడార్లు, ఉరలీలు మున్నగు వారిలో నీగ్రిట్ లక్షణములు ఉన్నాయి.) గుహ అంతకు పూర్వమే జుకర్మన్ చరిత్ర పూర్వ, చరిత్ర ప్రారంభ యుగములనాటి మానవ కళేబరావశేషములను, ఇండియా త్రవ్వకములలో లభించిన వాటిని పరిశీలించి, సరిగ్గా నేడు వున్న మానవ వర్గముల వారే ఆనాడును ఇండియాలో నివసించుచుండిరని నిర్ధారణ చేశారు. ఇకపోతే దక్షిణ భారత భాషల్లో ఏ భారతీయ భాషలోను భారత శబ్దం లేదు. ఇండియన్ లాంగ్వేజస్ పుట్టు పూర్వోత్తరాల మీద కృషి చేసినవారెవ్వరూ భారత్ శబ్దాన్ని పేర్కొనలేదు. నిజానికి తెలుగు, తమిళ, కన్నడం, మళయాళ భాషలకు మూలం ద్రావిడ భాషే. అయితే అవి 21 భాషలుగా అభివృద్ధి చెందాయి. బ్రాహ్మాయీ, మాల్తో, కూడుఖ్, గోండి, కొండ, కోయి, మండ, పర్జి, గదబ, కోలామీ, పెంగీ, నాయకీ, కువి, తెలుగు, తుళు, కన్నడం, కొడుగు, తొద, కోత, మలయాళం, తమిళం మధ్య ద్రావిడ భాషల్లో తెలుగు వుంది. దక్షిణ ద్రావిడ భాషల్లో తమిళం వుంది. వాఙ్మయ దృష్టితో చూడకుండా భాషా చారిత్రక దృష్టితో చూస్తే మధ్య ద్రావిడ ప్రాచీనమైనది. క్రీస్తు పూర్వం మూడు వేల సంవత్సరాల నాడు మూల ద్రావిడ భాష నుంచి ఈ భాషలు ఒకటకటి స్వతంత్రతను సంతరించుకున్నాయని భాషా చరిత్రకారులు చెప్తున్నారు. ఒకటకటి స్వతంత్ర భాషగా రూపొందడానికి వెయ్యి యేండ్లు పట్టింది. తెలుగు భాష ప్రభావం ఇప్పటికీ తెలుగు తెగలమీద వుండటాన్ని మనం గుర్తించాలి. ముఖ్యంగా కోయ భాషలో ఎన్నో తెలుగు పదాలు వున్నాయి. కోయ భాషమీద పరిశోధన చేసిన జె.కాయన్ ఈ విషయాన్ని చెప్పారు. కోయ జాతి అతి ప్రాచీనమైనదని మనకు సామాజిక శాస్త్ర చరిత్ర చెప్తున్న సత్యం. పైగా అది మాతృస్వామిక పునాది కలిగిన జాతి. ఉనికి ప్రాచీనమైంది. వీళ్ళని కోయలని, కొండులని, కూయిలని పిలుస్తారు. అతి ప్రాచీనమైన భాషా గణాల్లో కోయలు ఒకరు. అయితే ఈ కోయ భాషలో విశేషంగా తెలుగు వుండడం వీళ్ళు తెలుగు జాతి అవడం వల్ల వ్రాతలేని తెలుగు అతి పురాతన కాలంలోనే వుందని మనకు అర్థమౌతుంది. తెలుగు భాష యొక్క ప్రాచీనతను తెలుసుకోవాలంటే మనం ఇప్పటికి తెలుగులో అతి ప్రాచీనులైన తెగల గురించి మనం పరిశీలించవలసిందే ఇప్పటికి కోయల పాటల్లో తెలుగు శృతి, తెలుగు పదజాలం వుంది. వాళ్ళ నృత్యాలు కూడా మనం పరిశీలించవలసివుంది. భాషా చరిత్రకి, భాషా చరిత్రను మనం వరిశీలించినప్పుడు అది సామాజిక చరిత్ర నుండి రూపొందింది. లిపి లేని భాషలను వదిలివేస్తూ వెళ్ళినంత కాలం అవి మౌళిక దశలో అంతరించే ప్రమాదం వుంది. తెలుగులో అతి ప్రాచీన జాతుల్లో సవరలు ఒకరు. వారి పాటలు మనకు ఆర్యులకు పూర్వం నాటివి. ఇకపోతే దక్షిణ ఇండియా చరిత్రలో మహోన్నతమైన రాజ్యాలు విలసిల్లాయి. గుప్తుల కాలంలో హిందూ భావజాలంకు గురైనా బౌద్ధ సంస్కృతి వికాసం దక్షిణ ఇండియాలో నిరంతరంగా వర్థిల్లింది. అశోకుని యొక్క ప్రభావం దక్షిణ ఇండియాలో చారిత్రకంగా పడింది. మరి ముఖ్యంగా మైసూరులో అశోకుని ప్రభావంతో విలసిల్లిన బౌద్ధ సంస్కృతి ఈనాటి చారిత్రక తాత్విక, సాహిత్య, కళా కేంద్రం దక్షిణాది భాషలు ప్రజల జీవన సంస్కృతి నుండి పుట్టినవి. మౌలికమైన దక్షిణాది భాషల్లో కూడా ఎన్నో దక్షిణాది రాష్ట్రాలలో పొంగి పొర్లింది. జైన, బౌద్ధ, తాంత్రిక, సాంఖ్యయోగ వైవిధ్యం కూడా అసమానమైంది. ఇకపోతే ఆంధ్రజాతి నాగులుగా పిలవపడడం నాగజాతికి ఆర్య జాతికి వున్న వైరుధ్యం భారతంలో వర్ణించబడింది ఆర్యులకు నాగులు బద్ధ విరోధులని నాగ సంతతి నాశనం చేయడానికి వారు ఖాండవ వనదహనం చేశారని ఆ నాగులే కర్ణుడి అస్త్రంగా రూపొంది అర్జునుడిని హతమార్చాలని ప్రయత్నం చేశారనే భారత కథనం వల్ల ఆర్యులకు నాగులకు బద్ధ వైరం అనేది మనకు అర్థమౌతుంది. నాగులు బౌద్ధాన్ని ఆదరించినట్లు అంబేద్కర్ తన గ్రంథాల్లో పేర్కొన్నాడు. ఆంధ్రులు ఉత్తరాది భూముల్లో నివసించారనే వాదం కూడా వుంది. 'వాయు బ్రహ్మాండాది పురాణాల్లో హిమాలయాల కావలి ఉత్తర భూముల్లో నదీ తీరంలో ఆంధ్రులకప్పుడు నివసించిన సూచనలున్నాయి మధ్య ఆసియాలోని ఆక్సస్ నదియే పురాణాల్లోని వక్షు (చక్షు) నది. ములకలు, దురదులు, పారములు, పహ్లోదులు మొదలైన తెగలు ఆంధ్రుల ఇరుగు పొరుగున ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి.

'ఆంధచేనమ రూంశ్చైవ నణ్ణణాన్ సర్వమూలికాన్
సాన్ద్రాం స్తూషారాం స్తంపాకాన్ పహ్లవాన్ దరదాన్ శకాన్
ఏతాని జనపదాన్ చక్షు ప్లావయన్తే గతోదధిమ్'

అని వాయు పురాణము నేటికీ మధ్య ఆసియాలో బలక్ పశ్చిమాన నూరుమైళ్ళ దూరంలో 'అన్ధకుయి' అనే ప్రాంతం వుంది. అఫ్ఘనిస్తాన్‌లో యుద్ధ ప్రియులైన ఒక జాతి పేరు అన్ద్రి లేక అంధేరి. వక్షు (చక్షు) నదీ తీర వాసులుగా పురాణాలు పేర్కొంటున్న దరద, పహ్లవ, ములక, పారదాది తెగలు చారిత్రక కాలంలో తిరిగి ఆంధ్రులకు పొరుగువారుగా దక్షిణాపథంలో కనిపిస్తున్నారు. ఇకపోతే ప్రసిద్ధ చరిత్ర కారులు బి.ఎస్.ఎల్.హనుమంతరావు గారు తన ఆంధ్రుల చరిత్రలో ఆంధ్రులు ఋగ్వేద కాలం నాటివారని వారు నాగులుగా ఆర్యులతో పోరాడాలని ఖాండవవన దహనం సర్పయాగం తరువాత వారు వింధ్య పర్వతాల ఇవతలికి వచ్చారని, వారే ఆంధ్రులుగా పిలువబడ్డారని ఇలా నిరూపిస్తున్నారు. 'ఋగ్వేద కాలంలో (క్రీ.పూ. 2000) నాగులు పంజాబు ప్రాంతంలో నివసిస్తూ ఆర్య దండ యాత్రలను తీవ్రంగా ప్రతిఘటించినారు. వీరిని శశ్రుదేవులని ఆర్యకర్మలకు విరోధులని ఋగ్వేదం వర్ణిస్తున్నది. వీరు మదనోత్సవాలలో ప్రధానాంశమైన లింగారాధకులయినట్లు గ్రహించవచ్చు. నాగులకు, ఆర్యులకు జరిగిన తీవ్ర సంఘర్షణలో 'ఖాండవ దహనం' జనమేజయ 'సర్పయాగం' రెండు ముఖ్య ఘట్టాలు. ఈ ప్రమాదం నుండి తప్పించుకొన్న నాగులు దక్షిణంగా వలసవచ్చి కృష్ణా ముఖద్వారంలో స్థిరపడి ఉంటారు. అమరావతీ శిల్పాలలోని రాజులకు రాణులకున్న సర్ప కిరీటాలు వారి జాతీయతకు చిహ్నాలే. ఇకపోతే భారతదేశంలో మొదటి గ్రంథం అయిన ఇండియా తర్వాత రెండవది గాథా సప్తశతి. సుమారు వెయ్యి సంవత్సరాలు తెలుగు వారి మీద పరిపాలన చేసిన ప్రాకృత సంస్కృత భాషల పెత్తనాన్ని తట్టుకొని అది నిలబడడం ఒక ఎత్తైతే ఆ సందర్భంగా తెలుగు వాఙ్మయం గ్రంథస్థం కాకుండా పోయింది. ప్రాకృత భాషలో వచ్చిన వాఙ్మయంలో పేర్కొనతగింది. హాలుని గాథాసప్తశతి అని ఇది ఎలా ఏర్పడింది. అంటే హాలుడు శాతవాహన చక్రవర్తి ఇతడు పండితుడు కవి. ఎందరో కవుల్ని పండితుల్ని పోషించాడు. ఎందరో కవులకు ఆశ్రయమిచ్చాడు. ఆ కవులందరి కవితలను కూర్చి శ్రీ పాలితుడు అనే కవి గ్రంథంగా చేసి గాథా సప్తశతి పేరు పెట్టి హాలుని పేర ప్రకటించాడు. ఇందులో 350 మంది కవులు వున్నారు. ఇందులో ప్రముఖంగా తెలుగు పదాలు పేర్కొనబడ్డాయి. సప్తశతిలోని కొన్ని గాథలను హాలుడే రచించాడు. హాలుని పట్టపురాణి యలయవతి.

ఈ చారిత్రక ఆధారాలను బట్టి చూస్తే భారత్ శబ్దం వలన ఇండియా యొక్క ఐడెంటిటీ కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది భారతదేశానికి చాలా నష్టం. భారతదేశం అని, హిందూ దేశం అని, ఇండియా అనే మూడు పేర్లలో కూడా జాతి, మత, లింగ, కుల, వర్ణ ప్రాంతాలకు అతీతమైన పేరు ఇండియా. అంబేద్కర్, మహాత్మాఫూలే, పెరియార్ ఈ దృక్పథంతోనే తమ గ్రంథాలు రాశారు. ఇండియన్ హిస్టరీ రాసిన వారంతా ఈ దృక్పథంతోనే రాయడమే కాక, భారత అనే శబ్దాన్ని ఎఆర్‌శీతీఅ-ఖఅం గుర్తించలేదు. బిజెపి., ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఇండియాని వెనక్కి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఇది వారికి కూడా నష్టమే. ఇది అందరికీ నష్టమే. చరిత్ర బోర్డ్ మీద చాక్‌పీస్‌తో రాసిన రాత కాదు. దానికి స్పష్టమైన ఆధారాలున్నాయి. ఇండియన్ హిస్టరీ ప్రమాణబద్ధమైనది. దీనికి పునాదిగా పురాతత్వ శాస్త్రం, భాషా శాస్త్రం, మానవ పరిణామ శాస్త్రం ఆధారాలుగా ఉన్నాయి. హిందూ శబ్దానికి పరిమితమైనటువంటి వారు భారతదేశంలో 30 కోట్ల కంటే లేరు. ప్రపంచం అంతా ఇండియావైపు చూస్తున్నా ఈనాడు సంస్కృతీకరణ ద్వారా దేశీయ ప్రజలను అవమానిస్తున్నారు. సంస్కృతీకరణ రుద్ధబడింది. కానీ అది దేశీయమైంది కాదు. అనేక భాషలు, సంస్కృతుల, జాతుల, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యాంగ బద్ధమైన ''ఇండియా''నామ వాచకాన్ని మార్చడం అహేతుకం. దేశంలోని ప్రజలందరూ ప్రజాస్వామ్య, లౌకికవాద, సామ్యవాద శక్తులందరూ ఇండియా అని బలపరుస్తున్నారు. అధిక జనుల అభిప్రాయమే చారిత్రక సత్యం. శబ్దాలు మార్చడం ద్వారా చరిత్ర మారదు. చరిత్ర ఓ ఉజ్వల భవిష్యత్తుకు సాక్ష్యం.

**డా॥ కత్తి పద్మారావు**

## ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్స్ లో న్యూయార్క్ కార్డియాలజిస్ట్ రవి ఉపన్యాసం




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఎన్.ఆర్.ఐ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తగరపువలస లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్నోట్ హెల్త్ సెంటర్ న్యూయార్క్ అమెరికా నుండి వచ్చిన ప్రముఖ కార్డియాలజిస్ట్ రవి ఆకుల యువకుల గుండెపోటుపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న ప్రపంచ హృదయ దినోత్సవం. జరుపుకుంటారు. ఈ దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య కళాశాల డీన్ డాక్టర్ పీవీ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత కార్డియాలజిస్టులు డాక్టర్ సుజిత్ కుమత్, డాక్టర్ సురేష్ కుమార్ మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరిన తెదేపా నేతల నిరసనలు



నరసాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా 19వ రోజు శుక్రవారం నరసాపురం, మొగల్తూరు మండలాలకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, సంకు భాస్కర నాయుడులు రిలే దీక్షలను ప్రారంభించారు. గొర్ల సూర్య నారాయణ, మన్నె బాలకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, కైల వెంకటేశ్వర రావు, మన్నె రామకృష్ణ, కైలా ముత్యాల రావు, గొర్ల వెంకటేశ్వరరావు, గొర్ల సత్యనారాయ, మన్నె రాంబాబు, కానుబోయిన వంశీ, కానుబోయిన సుబ్బారావు, కైల పెంటయ్య, దండుబోయిన నాగరాజు, చిమ్మిలి శ్రీనివాసు, కందుల నవీన్, కైల సతీష్, కోరశిక శ్రీను, మన్నె సతీష్, మన్నె హరి, టి. రాజేష్, సూరారపు బలరామ్, సూరారపు శ్రీరాములు, సూరారపు గణపతి, సూరారపు శ్రీనివాసు, సూరారపు సత్యనారాయణ, తలారి వీరుళ్ళు, గొన్నూరి వీరరాఘవులు, నందా రామకృష్ణ, మోరబోయిన శివకృష్ణ, రామకృష్ణ, బస్వాని నాగమణి తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపారు.

## చంద్రబాబుకు మద్దతుగా న్యాయవాదుల నిరశన




భీమవరం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ భీమవరంలోని న్యాయవాదులు శుక్రవారం స్థానిక న్యాయస్థాన ప్రాంగణం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు నమోదుచేసి అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబుకు, అరెస్టు చేయాలనుకుంటున్న లోకేష్ లకు ఉన్నత న్యాయస్థానాల నుండి న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో తెదేపా పశ్చిమ గోదావరి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నీలాతి రమేష్, నియోజకవర్గ అధ్యక్షుడు పాకా రమేష్, న్యాయవాదులు చల్లబోయిన రంగారావు, బాణాల శివయ్య, రేవూరి రాంబాబు, చల్లబోయిన శ్రీనివాస్, కట్టా ఈశ్వర్, ఆరేపల్లి ఏడుకొండలు, మారెళ్ళ నరసింహమూర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ కు ఎంపికైన కారంపూడి మోడల్ స్కూల్ విద్యార్థులు



కారంపూడి... సెప్టెంబర్29 ...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ కి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మీడియాకు తెలియజేశారు అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ కే ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పి చరణ్10వ తరగతి సంజయ్ రామస్వామి 10వతరగతి విద్యార్థులు ఎంపికైనట్లు నాట్కో ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ క్యాంపు వద్ద సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 2 తారీకు వరకు క్యాంపు నిర్వహిస్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంపికైన వారిని అభినందనలు తెలియజేశారు.

# గోవిందపురంలో టిడిపి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా శక్తి రథయాత్ర



కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 29: జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో మహిళా శక్తి చైతన్య రథయాత్ర నిర్వహించి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి వార్వలేకే ఈ ప్రభుత్వం సైకో జగన్ రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నారని రేపు రాబోయే టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం అందించాలని ఉద్దేశంతో మేనిపోస్టు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి పథకం మహిళల సంక్షేమ ఫలాలను అందిస్తుందని 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500, అలాగే దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు చొప్పున పంపిణీ, ఇంటింటికీ మంచినీరు, అన్నదాత పథకం ద్వారా ప్రతీ రైతుకు, కౌలు రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం, ప్రతీ నిరుద్యోగుకి యువగళం నిధి క్రింద నెలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం, మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని, మహాశక్తి పథకం మహిళలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని భద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల అనంతలక్ష్మి, గొల్లవల్లి శ్రీదేవి, పోలినాటి ధర్మానందకుమారి, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, ఎల్లాటి అమ్మాజీ, చెక్క మరియా, చల్లా రాజ్యలక్ష్మి, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, దాపర్తి సీతారామయ్య, సర్వసిద్ధి లక్ష్మణరావు, రేఖ బుల్లి రాజు, సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు రామిరెడ్డి ఏసు ధర్మరాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, నాని రాజు, హనుమంతు పద్మనాభం, మాజీ సర్పంచ్ కొల్లి బాబురావు, మార్నీడి నాగేశ్వరరావు, ఎండి కాజా, కొండ్రోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సరైన జీవన శైలిని అవలంభిస్తూ, గుండెను సంరక్షించుకోవాలి




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రతి ఒక్కరూ సరైన జీవన శైలిని అవలంభిస్తూ, గుండెను సంరక్షించుకోవాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నగరంలోని డాక్టర్ శివప్రసాద్ హృదయాలయలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుండె వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను డాక్టర్ శివప్రసాద్ తో కలిసి డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివన్నారాయణ మాట్లాడుతూ, గుండె ఆరోగ్యం పట్ల, హృదయ సంబంధ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వరల్డ్ హార్ట్ డేను జరుపుకున్నామని అన్నారు. ఇతర వ్యాధులతో పోల్చితే, హృద్రోగాల కారణంగా అత్యధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారని విశ్లేషించారు. అనంతరం, ప్రఖ్యాత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి. శివప్రసాద్ మాట్లాడుతూ, 'యూజ్ హార్ట్ నో హార్ట్' అనే నినాదంతో ఈ ఏడాది వరల్డ్ హార్ట్ డేను జరుపుకుంటున్నామని తెలిపారు. నివారణ, గుర్తించడం, సరైన చికిత్స అనే మూడు అంశాలను గుండె సంరక్షణలో ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. గుండెపోటు వచ్చిన తర్వాత గోల్డెన్ అవర్ గా పేర్కొనబడే తొలి గంట సమయంలో సరైన చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. గుండెపోటు వచ్చిన వారి ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ ప్రభావవంతమైనదని, విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరికీ సీపీఆర్ నిర్వహించడంపై శిక్షణనివ్వాలని అన్నారు. తమ హాస్పిటల్లో ప్రతిరోజూ ఉదయం సీపీఆర్ శిక్షణనిస్తున్నామని డాక్టర్ శివప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష్, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హార్ట్ డే మారథాన్ కు విశేష స్పందన

విజయవాడ, సెప్టెంబర్ 29 : గుండె సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ఎన్టీఆర్ జిల్లా



కలెక్టర్ డిల్లీరావు అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మారథాన్ - 2023 నిర్వహించారు. ఈ మారథాన్ ను ఇందిరాగాంధీ స్టేడియం వద్ద కలెక్టర్ డిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవన శైలిలో మార్పుల కారణంగా అనేక మంది హృద్రోగాల బారినపడుతున్నారన్నారు. కొవిడ్ అనంతరం గుండె సంబంధ వ్యాధుల బారినపడుతున్నవారి సంఖ్య పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సక్రమమైన జీవన విధానాన్ని అవలంభించడం, మానసిక ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్త వహించడం ద్వారా గుండెను పదిలంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం, వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ అధినేత డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ, గుండె వ్యాధుల పట్ల అవగాహన కలిగివుండటం, వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా గుండెకు రక్షణ లభిస్తుందని అన్నారు. ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండటం, శారీరక వ్యాయామం చేయడం, సరైన ఆహారపు అలవాట్లను అవలంభించడం ద్వారా గుండె వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త వహించవచ్చని సూచించారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలకు తమ హాస్పిటల్ నందు అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 24 గంటల అత్యవసర చికిత్సా విభాగం, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో గుండె వ్యాధులకు సమగ్ర వైద్య సేవలను అందిస్తున్నామని డాక్టర్ గుంటూరు వరుణ్ వివరించారు. ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ప్రారంభమైన వరల్డ్ హార్ట్ డే మారథాన్, ఎంజీ రోడ్డు మీదుగా పీవీపీ మాల్, మొగల్రాజపురం, ఫుడ్ కోర్ట్ మీదుగా తిరిగి ఇందిరాగాంధీ స్టేడియంకు చేరుకుని ముగిసింది. ఈ సందర్భంగా స్టేడియంలో సీపీఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన జుంబా నృత్యాలు, యోగా, సోలో రింగ్ ప్రదర్శనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాల్లో విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, విజయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్జునరావు, తొండెపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ శిల్ప



ప్రజా పాలన న్యూస్. వెదురు కుప్పం మండలం కేంద్రంలో నిర్వహించిన పరిశుద్ధ కార్మికులను ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు కార్మికులు ఉత్తమంగా సేవలు అందిస్తున్న కార్మికులను వెదురుకుప్పం సర్పంచ్ శిల్పా రామయ్య , పరిశుద్ధ కార్మికులు ఎం వెంకటేష్ , ఎం చిన్న దొరై, కే చిన్నదొరై, పి చెల్లయ్య, ఈ నలుగురు వెదురు కుప్పం మండలని పరిశుద్ధంగా చేసి మంచి ప్రాధాన్యత తెచ్చుకున్నారు. వీరి నలుగురికి ఎంతో వెదురుకుప్పం పంచాయతీని పరిశుభ్రంగా చేసినందుకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ శిల్ప మాట్లాడుతూ ఇటువంటి సేవకులు అన్ని పంచాయతీలలో చేయాలని మీరు చేసినందుకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి హేమ సుందర్ రెడ్డి, జడ్పిటిసి సుకుమార్, సర్పంచ్ శిల్ప వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో మహిళా కమిషన్ ఎక్కడ?



భీమవరం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో మైనర్ బాలికలు, యువతులపై అత్యాచారాలు, హత్యలు రోజు రోజుకి పెరుగుతున్నా మహిళా కమిషన్ స్పందించడం లేదని ఏపీ మహిళా కమిషన్ ఏమైందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. భీమవరం పట్టణం గాంధీనగర్ లెప్రసీ కాలనీలో మైనర్ బాలికపై అత్యాచారం, హత్య విషయం తెలుసుకున్న డాక్టర్ రాజ్యలక్ష్మి శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో శవపరీక్ష వద్ద ఉన్న బాలిక తల్లిదండ్రులను పరామర్శించి వారిని ఓదార్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నాసిరకం మద్యం, గంజాయి విచ్చలవిడిగా సేవిస్తున్న యువత సంఘవ్యతిరేక శక్తులుగా మారి అరాచక అత్యాచార, హత్యలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపారని విమర్శించారు. అత్యాచారం, హత్య చేసిన వారికి న్యాయస్థానాలలో వేగంగా శిక్షలు విధించే విధంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డాక్టర్ రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, తెలుగుమహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నశిమాబేగం, పట్టణ అధ్యక్షురాలు ఎండి.షబీనా, ప్రధానకార్యదర్శి గంధం రాధ, పట్టణ కార్యదర్శి బి.పద్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఎసుపాదం, తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-19 S.G.F జిల్లా స్థాయి వాలీబాల్ / ఫుట్ బాల్ / రోప్ స్కిప్పింగ్ పోటీలలో వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ



పల్నాడు జిల్లా. నరసరావుపేట . సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి. ): ఈ నెల 27 న తేదిన సత్తెనపల్లి జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన వాలీబాల్ మరియు ZPHS జడ్పీహెచ్ఎస్ నందిగం లో నిర్వహించిన ఫుట్బాల్ మరియు ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్., జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన రోప్ స్కిప్పింగ్ జిల్లా స్థాయి పోటీలలో వాగ్దేవి విద్యార్థులు గొప్ప ప్రదర్శన కనపరిచి గుంటూరు జిల్లా బరిలో జరగబోయే రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక అయిన విద్యార్థులు అక్టోబరులో జరగబోయే పోటీలలో పాల్గొంటారని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. అండర్ -19 వాలీబాల్ విభాగంలో బి . సాయి కుమార్ , పి. హరిక ., ఏమ్. శ్రీలక్ష్మి , అండర్-19 ఫుట్బాల్ విభాగంలోSK.నాగనజీర్ , అండర్ -19 రోప్ స్కిప్పింగ్ విభాగంలో SK.షాజహాన్ , గొప్ప ప్రతిభ కనపరిచి జిల్లా జట్టుకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం క్రిష్ణారావు, పి.వి. అచ్యుతరావు ఫిజికల్ డైరెక్టర్ రాయల అంజనేయులు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# దేశంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు అభద్రతా భావానికి గురవుతున్నారు: బాపట్ల ఎంపీ నందిగం సురేష్



బాపట్ల జిల్లా. బాపట్ల. సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి.): దేశంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు అభద్రతాభావానికి గురవుతున్నారని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు . శుక్రవారంస్థానిక ఉద్దండరాయుని పాలెం లో తన స్వగృహమునందు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరం ఏర్పాటు చేసిన చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను పాంప్లెట్లను ఆవిష్కరించి పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ ఎంపీ గారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు అభద్రతా భావానికి గురవుతున్నారు అని కేవలం మతం మారడం వల్ల అసమానత, అంటరానితనం తొలగిపోదు అని, కొన్ని షెడ్యూల్డ్ కులాలు జుమాత్‌గా మారడం వల్ల వారి సామాజిక హోదాలో ఎలాంటి మార్పు ఉండదు అని షెడ్యూల్డ్ కులం మతం మారితే, షెడ్యూల్డ్ కులాలు అనుభవిస్తున్న హోదా మరియు రిజర్వేషన్లను కోల్పోతారని భారత రాజ్యాంగంలో ఎటువంటి కారణం లేదు అని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో మాత్రమే ఈ నిబంధన ఉంది అని ముందు హిందూమతంలోనే కొనసాగాలని అన్నారు. తరువాత దానిని సవరించి సిక్కు లేదా బౌద్ధ మతాలలో కూడా కొనసాగించవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవులు 3వ పేరాను కోరుతున్నారు అని

రాష్ట్రపతి ఉత్తర్వు 1950ని సవరించి వారికి షెడ్యూల్డ్ కులాల హోదా కల్పించాలి అని 1950 రాష్ట్రపతి ఉత్తర్వులలోని 3వ పేరా ఆధారంగా షెడ్యూల్డ్ కులాలు హిందూయేతర మతాలను అవలంబిస్తే వారిని షెడ్యూల్డ్ కులాలుగా పరిగణించబోమని, ఎస్సీలను అనర్హులుగా ప్రకటిస్తూ వంకరగా ఇచ్చిన ఉత్తర్వులను గతంలో సుప్రీంకోర్టు తెలియజేసింది అని ఆయన అన్నారు, అంతేకాక రిజర్వేషన్ మరియు సంక్షేమ ప్రయోజనాలు ఆర్టికల్ 25కి విరుద్ధం మరియు ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగానికి విరుద్ధం. పంజాబ్ హర్యానా స్టేట్ హై కోర్ట్ సివిల్ అప్పీల్ నంబర్. 4870 ఆఫ్ 2015 ప్రకారం ఆర్టికల్ 25 ప్రకారం కులం మతానికి అతీతంగా ఉంటుంది అని ఏ మతాన్ని అయినా ఆచరించవచ్చు, కులం వారసత్వంగా వస్తుంది. పుట్టుక, రక్తం, సంప్రదాయం, విశ్వాసం, నమ్మకం మరియు ఎన్ని మతాలనైనా అంగీకరించవచ్చు, ఎవరైనా %ూజ% కులంలో జన్మించినట్లయితే, అతను చివరి వరకు ఎస్సీగా ఉంటాడు, మతం కులాన్ని మార్చదు. స్పష్టమైన తీర్పు వెలువడింది. 1995 నుండి 1997 వరకు కేంద్ర ప్రభుత్వం చేసిన జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికతో పాటు, అనేక కమీషన్లు పైన పేర్కొన్న వాటిని ధృవీకరించాయి మరియు ఏ మతానికి చెందిన దళితులకైనా ఎస్సీ హోదా ఇవ్వాలని సూచించాయి. ఆ రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా 1950లో ఎస్సీ హోదా నిరాకరించబడిన దళిత సిక్కులు, దళిత బౌద్ధులు 1956లో మత స్వేచ్ఛ కోసం పోరాడారు, 1990లో ఎస్సీ మూడో పేరా 1950లో సవరించి ఎస్సీని పొందారు. హోదా మరియు వారు మత స్వేచ్ఛను రక్షించగలిగారు. దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని సుప్రీంకోర్టులో ఇప్పటికే దాదాపు పదిహేను వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ అంశంపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఇటీవలి కాలంలో మద్రాసు హైకోర్టు తీర్పు సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాబట్టి మాకు దయ చూపండి రాష్ట్రపతి ఉత్తర్వులు 1950 %ూ.జ%. మూడవ పేరాను సవరించి 1990లో %ూ.జ%. ద్వారా బుద్ధిజన్నకు అందుబాటులో ఉంచారు. దళిత క్రైస్తవులకు హోదా, ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము అన్నారు. త్వరగా నిర్ణయం తీసుకుని దళిత క్రైస్తవులకు న్యాయం చేయండి అని రాష్ట్రాల నుంచి ఆ రాష్ట్రము యొక్క అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లు కేంద్రానికి పంపడం జరిగింది ఆయనను కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై క్రైస్తవులకు మొండి చేయి చూపిస్తుందని ఈ మేరకు క్రైస్తవులందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో రెవ" ఘంటసాల ధర్మారావు పల్నాడు జిల్లా అధ్యక్షుడు, రెవ" జెల్లీ మోజేస్ , గుంటూర్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయుకులు కాల్వ చిన్నబాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ నరసరావుపేటలో 17వ రోజు రిలే నిరాహార దీక్ష



పల్నాడు జిల్లా. నరసరావుపేట . సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి.): డబ్బు, అధికారం వ్యవస్థతో జగన్ ఆటలాడుతున్నారని టిడిపి నేత డాక్టర్ చదలవాడ అరవింద బాబు విమర్శించారు. చంద్రబాబు అరెస్ట్ నిరసనగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న దీక్ష 17వ రోజుకు చేరుకుంది.నరసరావుపేటలో 17వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం క్లస్టర్ 3అబ్బూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్గొన్న నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ అధికారంతో జగన్ ఆటలాడుతున్నారని ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తారని అన్నారు చంద్రబాబు గారిని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని తెలిపారు ఈ వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తారస్థాయికి చేరాయి అన్నారు అనంతరం డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు , కడియాల రమేష్ , చెన్నుపాటి నాగేశ్వరరావు , దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, మక్కిన ఆంజనేయులు, కాసా రాంబాబు, కొల్లి వెంకటేశ్వర్లు, ఇండ్లమూరి రామారావు, అబ్బూరి శ్రీనివాసరావు, దాసరి నరసింహరావు, కూరపాటి పెద్ద శ్రీనివాసరావు, పద్మారావు, జాగర్లమూడి హనుమంతరావు, చింతిరాల బాలు, మల్లవరపు శ్యామ్, మనానే షరీఫ్, ఉమర్, పుల్లయ్య, ముద్దుకూరి బ్రహ్మయ్య, మాబు,నాగూర్, రఫీ, పమిడి జగన్నాథం, మరియదాసు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, మీరావలి, కుంచాల చినకిష్ణయ్య, మిట్ట నాగేశ్వరరావు, పేర కొండారెడ్డి ,కంచెటి వెంకటేశ్వర్లు, కొర్లపాటి మధు, మేడా సాంబశివరావు, చల్లా శివ ,మెల్ల ప్రవీణ్ కుమార్, నాగరాజు, సూదికుంట్ల లక్ష్మీనారాయణ, కనుమూరు లక్ష్మి, దాసరి ఉదయశ్రీ, లక్ష్మీ, చింతపల్లి శారద, ఉడత రమణ, జల్లిపల్లి శేషమ్మ, సైదమ్మ, రంగమ్మ, మొగిలిపువ్వ లక్ష్మి, బాలకోటయ్య , సుబ్బారావు, వెంకట్రావు, బాలస్వామి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె యూ లో భవన నిర్మాణ పనులు పునః ప్రారంభం

### తనిఖీ చేసిన ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమని



మచిలీపట్నం సెప్టెంబర్ 29 ప్రజాపాలన :కృష్ణా విశ్వవిద్యాలయంలో పలు భవనాల నిర్మాణ పనులు పునః ప్రారంభం అయ్యాయి. వివిధ కారణాల వల్ల గతంలో నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయిన నేపథ్యంలో నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య జి జ్ఞానమని ప్రత్యేక చొరవతో మళ్ళీ ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమని శుక్రవారం తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను ప్రతి రోజు పర్య వెక్షిస్తానని, నూతన నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు నీటితో తడపాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఫార్మసీ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, క్యాంటీన్, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం, కాంపౌండ్ వాల్, ప్రవేశ ద్వారం పనులు గతంలో అగిన నేపథ్యంలో ఇప్పుడు నిర్మాణ పనులు పునః ప్రారంభం కావడమే కాకుండా ఈ ఏడాది చివరి నాటికి వసతి గృహం లను అందుబాటులోకి తీసుకురావాలని ఉపకులతి ఆచార్య జి జ్ఞానమని పట్టుదలతో ఉన్నారు.

## గాదే పాపయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన కన్నా లక్ష్మీనారాయణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట . సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి. )డబ్బు, అధికారం వ్యవస్థతో జగన్ ఆటలాడుతున్నారని టిడిపి నేత డాక్టర్ చదలవాడ అరవింద బాబు విమర్శించారు. చంద్రబాబు అరెస్ట్ నిరసనగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న దీక్ష 17వ రోజుకు చేరుకుంది. నరసరావుపేటలో 17వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం క్లస్టర్ 3అబ్బూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాల్గొన్న నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ అధికారంతో జగన్ ఆటలాడుతున్నారని ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తారని అన్నారు చంద్రబాబు గారిని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని తెలిపారు ఈ వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తారస్థాయికి చేరాయి అన్నారు అనంతరం డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు , కడియాల రమేష్ , చెన్నుపాటి నాగేశ్వరరావు , దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, మక్కిన ఆంజనేయులు, కాసా రాంబాబు, కొల్లి వెంకటేశ్వర్లు, ఇండ్లమూరి రామారావు, అబ్బూరి శ్రీనివాసరావు, దాసరి నరసింహరావు, కూరపాటి పెద్ద శ్రీనివాసరావు, పద్మారావు, జాగర్లమూడి హనుమంతరావు, చింతిరాల బాలు, మల్లవరపు శ్యామ్, మనానే షరీఫ్, ఉమర్, పుల్లయ్య, ముద్దుకూరి బ్రహ్మయ్య, మాబు,నాగూర్, రఫీ, పమిడి జగన్నాథం, మరియదాసు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, మీరావలి, కుంచాల చినకిష్ణయ్య, మిట్ట నాగేశ్వరరావు, పేర %శీ% కొండారెడ్డి ,కంచెటి వెంకటేశ్వర్లు, కొర్లపాటి మధు, మేడా సాంబశివరావు, చల్లా శివ ,మెల్ల ప్రవీణ్ కుమార్, నాగరాజు, సూదికుంట్ల లక్ష్మీనారాయణ, కనుమూరు లక్ష్మి, దాసరి ఉదయశ్రీ, లక్ష్మీ, చింతపల్లి శారద, ఉడత రమణ, జల్లిపల్లి శేషమ్మ, సైదమ్మ, రంగమ్మ, మొగిలిపువ్వ లక్ష్మి, బాలకోటయ్య , సుబ్బారావు, వెంకట్రావు, బాలస్వామి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుబి

## అన్ని దానాల్లో అన్నదానం మిన్న: వేమా సురేష్



కంచికచర్ల సెప్టెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి అన్న దానం మహాధానమని ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు అన్నారు స్థానిక మహాలక్ష్మి అమ్మవారి గుడి ద గ్గర ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పా ల్గొన్న ఉపసర్పంచ్ సురేష్ బాబు కమిటీ సభ్యులు తో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచికచర్ల పట్టణం లో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రజలు అనేక రకాలుగా పూజించ టం చాలా ఆనందంగా ఉందన్నారు ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి ప్రజలు సంతోషంగా జీవించాలాన్నారు తదనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని సురేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించా రు ఈ కార్యక్రమంలో బండారు. వెంకట సాయి కుమా ర్, మక్కల.సన్నీ,గంపా దుర్గారావు ,గంపా.సురేష్, షేక్. బబ్లు, కనక నాగబాబు వల్లేపు. గోపాలకృష్ణ, త మ్మిశెట్టి.వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి. వాసు, గోపి, కోటి, పటాన్. మీరా భాష, నున్న. రాజేష్, వేముల.గోపి, శ్రీ కాంత్, సురేంద్ర, గుంజి.కోటి,మక్కల.కృష్ణ, బండారు. దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతో పేదలకు లబ్ధి



నరసాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టే జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు మంచి కార్యక్రమమని యర్రంశెట్టివారి పాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అన్నారు. నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ జనరల్ బాడీ సమావేశం సర్పంచ్ నాగ ముత్యమాంబ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వాలంటీర్లు, ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష మంచి కార్యక్రమమని ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ రోగులను గుర్తించి వారికి ఆరోగ్య సురక్షకు సంబంధించిన కూపన్లను జారీ చేయాలని ఆమె ఆశ వర్కర్లకు, వాలంటీర్లకు సూచించారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు అందించడం జరిగిందని వీటి ద్వారా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి మనిషికి రూ .5 లక్షల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఉపయోగించుకోవచ్చని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఉప సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, పిట్టా రామారావు, సెక్రటరీ రఘురాం, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త క్షేత్ర పర్యటన



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం రామవరం గ్రామం లో శుక్రవారం నాడు పెద్దాపురం ఏరువాక కేంద్రం డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు గారు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి ఈనిక దశలో ఉందని పైరు ఆరోగ్యం గా ఉందని, సాంబమసూరి రకం వరిలో అక్కడక్కడా బాక్టీరియా ఎండాకు తెగులు ఉందని, దీని నివారణ కొరకు చేలో సాగునీరు తీసి మళ్లీ కొత్త నీరు పెట్టాలి అని మరియు నత్రజని ఎరువును వేయకుండా ఎకరాకు 15 కేజీల పొటాష్ ఎరువు వేసుకోవాలన్నారు. ఉధృతి మరీ ఎక్కువగా ఉంటే ప్లాంటోమైసిన్ 1.0 గ్రాము ం కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. విపరీతమైన ఉక్కపోత, ఎండ వల్ల నల్లి ఉధృతి పెరిగే అవకాశం ఉందని, దీని కొరకు ప్రొఫెనోఫాస్ 2.0 మిల్లీ లీటర్ లేదా డైకోఫాల్ 5.0 మిల్లీ లీటర్ చొప్పున ఒక నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా నష్టాన్ని నియంత్రణలో ఉంచవచ్చు అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట వ్యవసాయ అధికారి శ్రీరామ్ మరియు రైతులు ఉన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సాగు చేసే ప్రతీ రైతు సెప్టెంబర్ 30 వ తేదీ లోపు కచ్చితంగా పంట నమోదు మరియు Ekyc చేయించుకోవాలి అని తెలిపినారు..

## పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సూచనతో లోన్ మేళ




అవినిగడ్డ సెప్టెంబర్ 29 ప్రజాపాలన :మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సూచనమేరకు ఎస్ బి ఐ మరియు యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గంలో లోన్ మేళ కార్యక్రమం నిర్వహించబడింది. బ్యాంకర్లు ఋణం కోసం వచ్చిన వారి పత్రాలు సేకరించారు, వారి సిబుల్ స్కోర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది వ్యక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమము పట్ల గౌరవనీయ బందరు ఎంపీ బాలశౌరి సంతృప్తిని వ్యక్తం చేసి బ్యాంకు వారిని అభినందించారు.

## మేరీ మట్టి మేరీ దేశం అనే నినాదంతో డైట్ అధ్యాపకులు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: ఈ దేశం కోసం, ఈ నేల, మట్టి కోసం ప్రాణాలర్పించిన దేశ నాయకులు, సైనికులు అమరవీరులను స్మరించుకుంటూ మేరీ మట్టి–మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు శుక్రవారం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఆయన ఆధ్వర్యంలో 'మేరీ మాటి మేరా దేశ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల పై పుట్టిన ప్రతి ఒక్కరూ రక్తసంబంధీకులే అని, అందుచేత ఐకమత్యంతో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఛాత్రోపాధ్యాయులు 'నా నేల నా దేశం' అంశంపై తయారుచేసిన వివిధ రకాల ప్రదర్శనలను ప్రదర్శిస్తూ భీమునిపట్నంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో సమావేశమై దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, దేశభక్తి నినాదాలు చేశారు. కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు సిపి సోమయాజులు, జె. మాధవి, సరిపల్లి త్రినాధరావు, పి. హరిణి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతలో.. ప్రజలు చైతన్యవంతులు కావాలి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 29 (ప్రజా పాలన న్యూస్): పరిశుద్ధమైన, ఆరోగ్య వంతమైన భారతావనిని ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపుదామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. పాకాల రైల్వేస్టేషన్ వద్ద చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చివేయడం ద్వారా స్వయంగా "స్వచ్ఛత హి సేవ" ఉద్యమానికి మోహిత్ రెడ్డి మద్దతు తెలియజేశారు. శుక్రవారం పాకాల పంచాయతీ సిబ్బంది"స్వచ్ఛత హి సేవ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి పంచాయతీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞపూనారు. ప్రజల్లో ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధనే లక్ష్యంగా సంకల్పించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన దేశాన్ని సృష్టించేందుకు అందరం కృషి చేయాలని విన్నవించారు. స్వచ్ఛమైన, పచ్చదనం, ప్లాస్టిక్ రహిత భారతదేశాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించాలని ప్రజలను కోరారు. ప్రధాని మోడీ అమలు చేసిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో రాష్ట్రంలో పరిసరాల పరిశుభ్రతకు సీఎం జగనన్న కృషి చేస్తున్నారని కొనియాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా పారిశుద్ధ్య మెరుగుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ ఉద్యమం ద్వారా ప్రజల్లో ఒక బాధ్యతాయుత ధోరణి అలవడిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నంగా పద్మజ రెడ్డి, సర్పంచ్ కస్తూరి, ఎంపిడిఓ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మండలం, మొగరాల పంచాయతీ భారతమిట్టలో అంగరంగ వైభవంగా కుంభాభిషేకం...



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, మోగరాల పంచాయతీలో భారతంమిట్ట ద్రౌపతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న కుంభాభిషేకంలో పాల్గొని... అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి. ద్రౌపతి అమ్మవారి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అక్కడికి చేరుకున్నారు. హెూరెత్తిన డబ్బులు, బాణాసంచా మోతతో గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. పులివర్తి సుధా రెడ్డి గారు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థప్రసాదాలను పులివర్తి సుధా రెడ్డిక అందజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ సుదర్శన్ స్వామి (పండు) 41వ రోజు పూజకు హాజరైన పులివర్తి నాని



తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన న్యూస్): రామచంద్రాపురం మండలం, సికే పల్లి పంచాయతీ, సురవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ సుదర్శన్ స్వామి (పండు) 41వ రోజు పూజకు హాజరైన తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హాజరై పండు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడపగడపకు అపూర్వ ఆదరణ


### ప్రతినెలా ఇంత లబ్ది గతంలో ఎన్నడూ లేదన్న అవతాతలు, అక్కా చెల్లెమ్మ
### గత నాలుగేళ్లుగా కలిగిన మేలును వివరిస్తున్న మంత్రి అంబటి
### సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం
### సంక్షేమ ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని ప్రజల ఆశీర్వాదం

ఆర్ అండ్ ఆర్ సెంటర్(రాజుపాలెం)ప్రజాపాలన : అడుగడుగునా ఆత్మీయ సహకరింపులు, ఇంటింటా ఆశీర్వచనాలు, ఎదురేగి మహిళల స్వాగతాలు, అందరి ప్రశంసల మధ్య పండుగ వాతావరణం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సాగింది. శుక్రవారం మండల పరిధిలోని ఆర్ఎన్ఆర్ సెంటర్ (కొత్త బోధనం) గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలోరాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఆయనతో పాటు పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి , స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు. అమ్మ .. అమ్మబడి అందిందా, పెద్దాయన పెన్షన్ అందుతుందా చెల్లెమ్మ చేయూత వచ్చిందా ?అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలపై ఆరాతీస్తూ ,వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి స్థానికులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా పాదయాత్రలోఇచ్చిన హామీలను 98 శాతం యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసి చూపించాలన్నారు. సంక్షేమ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచారన్నారు. ఇంటి స్థలాలు, ఇంగ్లీష్ మీడియం చదువులు, పరిపాల వికేంద్రీకరణ, సమతుల అభివృద్ధి, సంస్కరణలతో కూడిన ఆలోచన విధానమే ప్రజల ఆశీర్వచనాలకు కారణమన్నారు. పారదర్శకమైన సంక్షేమ అందిస్తున్న ఈ ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. 228 కుటుంబాలను ఆయన సందర్శించారు. వాలంటీర్ల సేవలపై ఆయన ఆరా తీశారు. స్థానికుల సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. మురుగుకాల్వల ఆధునీకరణ, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు , సిసి రోడ్ల నిర్మాణం, వంటి సమస్యలు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రూ 20 లక్షల గ్రాంట్ వస్తుందని వీటితో వనరుల, వసతుల కల్పన కల్పిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఇక్కడ సమస్యలు పరిష్కరం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాశం మహాలక్ష్మమ్మ, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, మండల కన్వీనర్ వేపురి శ్రీనివాసరావు మండల అభివృధి కమిటి చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, బాసులింగారెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, చంద్రమౌళి, పాశం నరసింహారెడ్డి , జె సి ఎస్ మండల ఇన్చార్జి పిలిబండ్ల అశోక్, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండ్డెం బాబురావు, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, తహసిల్దార్ అష్రఫ్ ఉన్నీసా బేగం, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.










## పల్నాడు కవితోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ .



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి. )అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాహిత్య అకాడమీ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో చరిత్రాత్మకంగా పేరొందిన పల్నాడుజిల్లాలో అక్టోబర్ 8న పల్నాడు కవితోత్సవం పేరిట శ్రీ శ్రీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ తెలిపారు. శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహిత్య కార్యక్రమాల్లో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 8న నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్ నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పల్నాడు కవితోత్సవం పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది కవులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొననున్నారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనవసరం లేకుండా కవులందరిని శాలువా, జ్ఞాపిక, పూలదండ, ప్రశంసాపత్రంతో సత్కరించనున్నామన్నారు. కవులందరికీ ఉచిత భోజన సదుపాయం కలిపించనున్నట్లు తెల్పారు. శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలో నిరంతరంగా జాతీయ శతాధిక కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలుగు సాహిత్యానికి తెలుగు భాషకు, తెలుగు కవిత్వానికి పెద్ద పీట వేస్తున్నామని ,ఈ కవితోత్సవంలో, పాల్గొనాలనే ఆసక్తి కలిగిన వున్న కవులు 7893356150 కి కాల్ చేసి తమ పేరును నమోదు చేసుకోవలసిందిగా కోరుచున్నాము.

## ఆంధ్రప్రదేశ్ బి. సి సంఘము రాష్ట్ర కార్యదర్శి. పంచుమర్తిని అభినందించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి. ):ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వెనుబడిన కులాల వారికి అత్యంత ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ వారికి అనేక పధకాలు ద్వారానే డైరెక్ట్ బెనిఫిట్ ఇస్తున్న తరుణం లో, రాబోయే ఎన్నికల్లో బి. సి లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గములలో మళ్ళీ వైస్సార్సీపీ గెలుపుకు ప్రచారం చేసే అంశం గురించి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ని మర్యాద పూర్వక ముగా కలిసి వారితో తో చర్చించడం జరిగింది అని ఆంధ్రప్రదేశ్ బి. సి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి లక్ష్మి భీమేష్ తెలిపారు. ఈ సందర్బంగా వారికి రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు బీద మస్తాన్ రావు ల సారధ్యములో ఢిల్లీలో జరిగిన కార్యక్రమాలు గురించి వివరించటం జరిగింది అని తెలిపారు. ఈ సందర్బంగా మ%శీ%్రతి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బి. సి లకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ముఖ్యముగా ఆర్. కృష్ణయ్య ని రాజ్యసభ కి పంపి, వైస్సార్సీపీ కి రాబోయే ఎన్నికల్లో మీ ఆంధ్రప్రదేశ్ బి. సి సంఘం తరుపున ఒక టీమ్ ఏర్పడి ఇప్పటినుండే సంఘ సమావేశాలు అన్ని నియోజకవర్గములలో పెట్టండి అని,మీ వారికి సంబందించిన పనులు మా ద్రుష్టి కి తీసుకువచ్చి, చేపించుకోవాలి అని అదేవిదంగా రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థులని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి అని పేర్కొన్నారు.అనంతరం మంత్రి పెద్దిరెడ్డి బి. సి సంఘము రాష్ట్ర కార్యదర్శి ని పట్టు కండువా తో సత్కరించారు.

## గిరిజనులకు ద్రోహం చేస్తున్న మంత్రి రాజన్న దొర :ఎం దారు నాయక్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి. ): మంత్రి రాజన్న దొర పదవి కోసం గిరిజనులకు ద్రోహం చేస్తూ, వారికి దక్కాల్సిన సొమ్ముని, రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాల్ని వారికి దక్కకుండా చేస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులు ఎం దారు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ను సుప్రీంకోర్టు కొట్టి వేస్తే, ఇతర రాష్ట్రాలు అప్పిళ్లకు పోయాయి కానీ, ఈ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి గా, ఏజెన్సీ మంత్రి గా ఉన్న రాజన్న దొర అప్పిళు కూడా పోకపోవటం చూస్తుంటే, గిరిజనలకు తాను ఏ విధంగా నాయం చేస్తున్నాడో, గిరిజనులు ఆలోచించుకోవాలన్నారు. గిరిజన గురుకులాల్లో పని చేసే ఏ.ఎన్.ఎం పోస్టుల భర్తీ వ్యవహారంలో మంత్రి పేషీ ఆమ్యామ్యాలకు పాల్పడుతోందన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో గిరిజనుల కోసం అమలు చేసిన 16 సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్యాయంగా ఎత్తే స్తే నోరెత్తలేని అసమర్థుడు రాజన్నదొర అని మండి పడ్డారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలకు కేంద్రం కేటాయించిన రూ. 16 కోట్లనిధులు ఏమయ్యాయో ఉప ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. నాలుగున్నరేళ్లలో గిరిజనులకు ఈ ప్రభుత్వం గానీ.. తాను గానీ ఏం వెలగబెట్టారో రాజన్నదొర చెప్పాలని, తన అసమర్థత... చేతగానితనాన్ని ప్రశ్నించడం పై ఆయన ఓర్చుకోలేకపోతున్నాడన్నారు. తన సొంత గ్రామంలో గిరిజన విద్యార్థుల కోసం పాఠశాల పెట్టించలేని వ్యక్తి, గిరిజనులకు ఏం న్యాయం చేస్తాడో,గిరిజనులందరుఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపిన ఈ ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఎస్టీ విభాగం గట్టిగా బుద్ధి చెబుతుందని, ఈ దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ అవినీతి పాలన పోవాలన్నదే గిరిజనుల నినాదం అని ధారు నాయక్ అన్నారు.

## వాహన మిత్ర నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే జగన్మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్




విజయవాడ సెప్టెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధివైయ స్సార్ వాహనమిత్ర నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహచర ప్రజాప్రతినిధులతో నందిగామ శాసనసభ్య లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పా ల్గొన్నారు

## టిడిపిని వీడి వైసీపీలోకి చేరికలు కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధిపట్ట ణంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృ హంలో పట్టణంలో పద్మావతి నగర్ కు చెందిన 10 మంది ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే టిటిడి పా లకమండలి సభ్యులు సామినేని ఉదయభాను సమ క్షంలో పార్టీలోకి చేరడం జరిగింది. అనంతరం ఉదయ భాను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వ ర్గాలకు పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి తాము ఎం తగానో కృషి చేస్తున్నామని చెప్పారు. పేదరిక నిర్మూ లనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలనను మెచ్చి ఇతర రాజకీయ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చే రుతున్నారని వెల్లడించారు. నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున వైసీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చెరుకుమల్లి రాంబాబు,ఉప్పె లి ప్రసాదు,మల్లెల సాయి,మారేపల్లి నాగేంద్ర,నిమ్మల గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకి అభినందనలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి. ): పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలంలోని రొంపిచర్ల గ్రామంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశంలోని పలు ప్రాంతాలలో 87 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. అందులోని భాగంగా 8 ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించబడగా 2 కేంద్రీయ విద్యాలయాలు పల్నాడు జిల్లాకు రొంపిచర్ల మరియు మాచర్ల గ్రామాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం ఎంతో కృషి చేసిన హ్యాట్రిక్ కుట్టబోతున్న నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి శుక్రవారం రొంపిచర్ల మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల మల్లికార్జున్ రెడ్డి , యేరువ రవీంద్రారెడ్డి , సూరిరెడ్డి నారాయణరెడ్డి పలువురు కలిసి శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అభినందనలు తెలిపి సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రొంపిచర్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "హనుమాన్" రిలీజ్ డేట్ పై క్లారిటీ!




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో, యంగ్ హీరో తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్న సూపర్ హీరో మూవీ హనుమాన్. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అయితే జనవరి 12, 2024 న సినిమా రిలీజ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించిన సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పటికే బడా సినిమాలు కూడా ఈ సంక్రాంతి సీజన్ ను క్యాష్ చేసుకోవడానికి రెడీ అవుతున్నాయి. అయితే రిలీజ్ డేట్ పై తాజాగా క్లారిటీ వచ్చింది. లేటెస్ట్ పోస్ట్ లో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మరొకసారి రిలీజ్ డేట్ ను మెన్షన్ చేశారు. హనుమాన్ రిలీజ్ డేట్ లో ఎలాంటి మార్పు లేదని తెలుస్తుంది. ప్రైమ్ షో ఎంటర్ టైన్మెంట్ పై నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్, హరి గౌర, కృష్ణ సౌరబ్ లు సంగీతం అందిస్తున్నారు. అమృత అయ్యర్, వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్ లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

## హీరోకి సారీ చెప్పిన ప్రకాశ్ రాజ్..!



కావేరి జల వివాదం తమిళనాడు కర్ణాటక ప్రజల మధ్య దూరాన్ని పెంచుతుంది. రాజకీయ నాయకుల మధ్య ఈ తీవ్రత ఎలా ఉన్నా అసలు ఈ వివాదానికి ఏమాత్రం సంబంధం లేని సినిమా వాళ్లని ఇందులోకి లాగుతున్నారు. కావేరి జలాల వివాదంలో తమిళనాడు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్న కన్నడిగులు తమిళ నటుల మీద తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. లేటెస్ట్ గా తమిళ హీరో సిద్ధార్థ్ తన సినిమా ప్రమోషన్స్ కోసం బెంగళూరు వెళ్లగా ఆయనకు నిరసన సెగ తగిలింది. కొందరు నిరసనకారులు సిద్ధార్థ్ ని కావేరి జలాల విషయమై స్పందించాలని కోరారు. దానికి ఆయన తిరస్కరించగా అలా అయితే ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని నిరసన కారులు గొడవ చేశారు. చేసేదేమి లేక సిద్ధార్థ్ అక్కడ నుంచి వెళ్లిపోయాడు. అయితే సినిమా ప్రమోషన్స్ లో సిద్ధార్థ్ పై కన్నడిగులు ప్రవర్తించిన తీరుపై నటుడు ప్రకాశ్ రాజ్ క్షమాపణ చెప్పారు. దశాబ్దాల కాలంగా కర్ణాటక తమిళనాడు మధ్య ఉన్న కావేరి జల వివాదాన్ని పరిష్కరించలేని అసమర్థ రాజకీయ పార్టీలను, పార్లమెంట్ సభ్యులను, రాజకీయ నేతలను వదిలేసి నిస్సహాయులైన సామాన్యులను, కళాకారులను అడ్డుకోవడం సరికాదని ప్రకాశ్ రాజ్ కామెంట్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని ఎంపీలను ప్రశ్నించాలి అంతే తప్ప సినిమా వాళ్లని అడ్డుకోవడం కాదని ఆయన అన్నారు. కన్నడ పౌరుడిగా కర్ణాటక ప్రజల తరపున క్షమాపణలు సిద్ధార్థ్ అంటూ ప్రకాశ్ రాజ్ ఎక్స్ లో తన మెసేజ్ పెట్టారు. సిద్ధార్థ్ నటించిన చిన్నా సినిమా ప్రమోషన్స్ కోసం కర్ణాటక వెళ్లిన సిద్ధార్థ్ పై కన్నడిగులు కావేరి జల నిరసన కారులు ఎటాక్ చేశారు. అతన్ని సభ నుంచి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. సిద్ధార్థ్ వారిని గౌరవించి ఆడిటోరియం నుంచి వెళ్లిపోయాడు.

## "గణపథ్" తెలుగు టీజర్ ను రిలీజ్ చేసిన చిరు!




బాలీవుడ్ యాక్టర్ టైగర్ ష్రాఫ్, కృతి సనన్, అమితాబ్ బచ్చన్ లు నటించిన చిత్రం గణపథ్. ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. తెలుగు లో ఈ సినిమా టీజర్ ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేయడం జరిగింది. టైగర్ ష్రాఫ్, కృతి సనన్, తన గురువు అమితాబ్ బచ్చన్ ల గణపథ్ తెలుగు టీజర్ ను రిలీజ్ చేయడం ఆనందం గా ఉంది అని అన్నారు. ఈచిత్రం సక్సెస్ సాధించాలి అని బెస్ట్ విషెస్ తెలిపారు. టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. టైగర్ ష్రాఫ్ మార్షల్ ఆర్ట్స్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో పాటుగా, సినిమాటోగ్రఫీ చాలా రిచ్ గా ఉంది. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 20 వ తేదీన ఈ సినిమా ను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. తెలుగు తో పాటుగా, హిందీ, తమిళం, కన్నడ మలయాళ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది.

## తండ్రి స్ఫూర్తితో శ్రీకాంత్ అడ్డాల పెదకాపు!




శ్రీకాంత్ అడ్డాల తెరకెక్కించిన 'పెదకాపు' చిత్రంపై భారీ అంచనాలు నెలకొంటున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరో కొత్త వాడైనా! శ్రీకాంత్ కి ఇలాంటి జానర్ కొత్తదే అయినా ప్రచార చిత్రాలు..స్టోరీ సినిమాపై మంచి అంచనాలు తీసుకొచ్చాయి. టైటిల్ కూడా ఓ సామాజిక వర్గానికి చెందినట్లుగా ఉండటంతో ! ఇందులో రాజకీయ అంశాలు ఏవైనా ఉన్నాయా? అన్న అంశం ఆసక్తిగా మారింది. పైగా ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తుండటంతో! ఈ కథలో బలం లేకుండా ఇంతటి సాహసం చేస్తారా? అన్నది అంతకంతకు హైప్ తీసుకొస్తుంది. ఈ నేపథ్యంలో అసలు ఈ కథకి ఎలా అంకురార్పణ జరిగింది? అన్న విషయాన్ని దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల రివీల్ చేసారు. 1982 లో రామారావు గారు పార్టీ స్థాపించినప్పుడు మా నాన్న ఊర్లో రాజకీయాల్లో చాలా క్రియాశీలకంగా ఉండేవారు. జీవితాల్లో ఏదో కొత్త మార్పు వస్తుందని ఆశ అందరిలో ఉంటుంది. ముఖ్యంగా యువతపై ఆ ప్రభావం ఉంటుంది. ఆ మార్పును ఆ రోజుల్లో నేను దగ్గరుండి చూసాను. నాకు అప్పుడే ఎంతో ఆసక్తిగా అనిపించింది. ఆ రోజుల్లో దాదాపు 294 మంది కొత్త వాళ్లను ఎంపిక చేసి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పుడొచ్చిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలోనే కొన్ని సంఘటనల ఆధారంగా ఈ కథ సిద్ధం చేసా అన్నారు. అలాగే కథకు సంబంధించిన కొన్ని కీలకమైన క్లూస్ ఇచ్చారు. 'అదో నదీ ఒడ్డున ఉన్న గ్రామం. కులాల మధ్య సమరంలో నిత్యం అక్కడ ఎన్నో ప్రాణాలు పోతుంటాయి. పెదకాపులతో జరిగే ఆధిపత్యపోరుని అక్కడి పెద్ద మనుషులు(ఆడుకాలం నరేన్-శ్రీకాంత్ అడ్డాల) శాశిస్తు ఉంటారు. అయితే అణిచివేత తప్ప మరో ఉన్నతి ఎరుగని కులానికి చెందిన ఓ యువకుడు(విరాట్ కర్ణ) ఈ వ్యవస్థకు తిరగబడతాడు. అక్కడి నుంచి గొడవలు కొత్త మలుపు తీసుకుంటాయి. ఊచకోతతో మొదలై ఆ ఊళ్ళో కొనఊపిరి తీసుకున్న ప్రతి ఆడబిడ్డ కన్నీటికి బదులు చెప్పాలని తెగబడతాయి. ఆ మలుపులే అసలు స్టోరీ' అన్నారు.

## వరల్డ్ వైడ్ అదరగొట్టిన "స్కంద" డే 1 వసూళ్లు..!




మన టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వచ్చిన మొట్ట మొదటి సాలిడ్ యాక్షన్ డ్రామా "స్కంద" ఇప్పుడు సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకున్న సంగతి తెలిసిందే. మెయిన్ గా గా అయితే ఈ చిత్రం మెయిన్ గా మాస్ ఆడియెన్స్ ని మెప్పించడంతో తెలుగు స్టేట్స్ లో రామ్ కెరీర్ లోనే హైయెస్ట్ వసూళ్లు ఓపెన్ కాగా ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా కూడా రామ్ కెరీర్ లో సాలిడ్ వసూళ్ళని మొదటి రోజు నమోదు చేసింది. మరి వరల్డ్ వైడ్ గా అయితే ఈ చిత్రం 18.2 కోట్ల గ్రాస్ ని అయితే అందుకుంది. దీనితో రామ్ మళ్ళీ తన మాస్ ఫామ్ లోకి వచ్చేసాడు అని చెప్పాలి. మరి వీకెండ్ లో కూడా సాలిడ్ వసూళ్ళని ఈ చిత్రం నమోదు చేస్తుందని చెప్పాలి. ఇక ఈ సినిమాలో హీరోయిన్స్ గా శ్రీలీల అలాగే సాయి మంజ్రేకర్ లు నటించారు. అలాగే థమన్ సంగీతం అందించిన ఈ చిత్రానికి శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ వారు నిర్మాణం వహించారు.

## టిల్లు కొత్త ప్రాజెక్ట్ కోసం ఇద్దరు ముద్దుగుమ్మలు?



డీజే టిల్లు సినిమా తో ఒక్కసారిగా యూత్ ఆడియన్స్ లో పాపులారిటీని సొంతం చేసుకుని ప్రస్తుతం అదే డీజే టిల్లు సినిమా సీక్వెల్ చేస్తున్న సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఒక వైపు టిల్లు స్క్వేర్ విడుదలకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల టిల్లు 2 వాయిదా పడింది. టిల్లు 2 సినిమా విడుదల కాకుండానే నీరజ కోన తో కలిసి సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రకటించిన విషయం తెల్సిందే. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ సినిమాలో హీరోయిన్స్ గా రాశి ఖన్నా మరియు శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయడం జరిగింది. అతి త్వరలోనే సిద్ధు తో కలిసి వారిద్దరు రొమాంటిక్ సన్నివేశాల్లో నటించబోతున్నారు. ఈ మధ్య కాలంలో రాశి ఖన్నా జోరు కాస్త తగ్గిందని చెప్పాలి. అయితే సిద్దు తో నటించే ఛాన్స్ రావడంతో ముద్దుగుమ్మకు కాలం కలిసి వచ్చిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరో ముదుగ్గుమ్మ శ్రీనిధి శెట్టి కేజీఎఫ్ తర్వాత చాలా ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటూ సినిమా ల్లో నటిస్తోంది. సిద్దు జొన్నలగడ్డ ప్రస్తుతం యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న హీరో. అలాంటి హీరోకు జోడీగా నటించే అవకాశం రావడం ఇద్దరు ముద్దుగుమ్మలకు లక్కీ ఛాన్స్ అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్స్ విషయంలో సిద్దు నుంచి లేదా నీరజ కోన నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.